


## సోలార్ మోడల్ విలేజ్ దేశంలోనే విప్లవాత్మక కార్యక్రమం

ప్రతి ఇల్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలి

రాష్ట్రంలో 81 గ్రామాల్లో 1,380 కోట్లు వెచ్చించి ప్రజలకు ఉచితంగా సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు

ప్రతి ఇంటికి సంవత్సరానికి 14వేలు ఆదాయం

సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

మంగళవారం 20, జనవరి 2026 16 పేజీలు


# కాంగ్రెస్ కార్యకర్తల్లో.. నయా.. జోష్..





ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల్లో నయా జోష్ కనిపిస్తుంది.. రానున్న మున్సిపల్,కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు కార్యకర్తలు తమ రక్తాన్ని ధారబోయాలని తద్వారా ఆయా మున్సిపాలిటీలను అభివృద్ధి చేసే బాధ్యత తనదేనని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఆదివారం పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముఖ్యమైన కాంగ్రెస్ కార్యకర్తలతో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగం ఆ పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

## తెలుగుదేశం ఓటు బ్యాంకును మలుచుకునేందుకు ఎత్తుగడ

సిపిఐ సభలో కామ్రేడ్‌గా మాట్లాడిన తీరు

ముగ్దులైన ఎర్రజెండా నాయకులు, కార్యకర్తలు

రెండు సభల్లో విజయవంతమైన సీఎం రేవంత్‌రెడ్డి

మరోవైపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బలంగా ఉన్న తెలుగుదేశం పార్టీ ఓటు బ్యాంకును తమకు అనుకూలంగా మలుచుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎత్తుగడ వేశారని,పలువురు రాజకీయ నాయకులు పేర్కొంటున్నారు. తెలంగాణలో ఖమ్మం,హైదరాబాద్ లోని కొన్ని ప్రాంతలలో మాత్రమే ఈ నాటికి తెలుగుదేశం బలంగా వుంది..రానున్న మున్సిపల్ ఎన్నికల్లో లబ్ధి పొందేలా ఎన్టీఆర్ వర్ధంతి రోజున వ్యహాత్మకంగా వ్యవహరించారని పలువురు భావిస్తున్నారు..తెలుగుదేశం పార్టీని లేకుండా చేసిన మాజీ ముఖ్యమంత్రి. బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ ను టార్గెట్ చేస్తూ బిఆర్ఎస్ గద్దెలను కూల్చివేయాలని తెలుగుదేశం కార్యకర్తలను రెచ్చగొట్టే విధంగా సీఎం చేసిన ప్రసంగం పచ్చ పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని కలిగించింది.

2వ పేజీలో...



2వ పేజీలో...

## మహిళలను మహారాణులుగా చేసేందుకే.. ఇందిరా క్రాంతి అమలు

వంద పడకల ఆసుపత్రి ప్రారంభం

వైద్యులు.. ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందించాలి

మెప్మా సంఘాలకు వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ

కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క

**మధిర జనవరి 19 ప్రభాతవార్త**

మహిళలను మహారాణులను చేసేందుకే ప్రజా ప్రభుత్వం ఇందిరా క్రాంతి పథకాన్ని తిరిగి కొనసాగిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం మధిర పట్టణంలో తొలుత రూ 34 కోట్ల అంచనా తో నిర్మాణం పూర్తి చేసుకున్న సామాజిక ఆసుపత్రి భవనాన్ని రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నాతో కలిసి ప్రారంభించారు. ఆస్పత్రిలో ఉన్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించిన ఆయన వైద్యులు ఈ ప్రాంత పేదలకు పూర్తి సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఇప్పటికే ఆరు కోట్ల రూపాయల తో అదనంగా మౌలిక సదుపాయాల కల్పనకు



## కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

బీఆర్ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్..

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 2 వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకులు తిరుపతి శ్రీను తో పాటు పలు కుటుంబాలు సోమవారం హైదరాబాద్ లో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి

2లో..

## స్టాఫ్ నర్సులే వైద్యులయ్యారు..

## చివరికి శిశువు బలి

చిన్న ఆపరేషన్.. పెద్ద విషాదం

ఐటిడీఏ పీఓ ముందు తల్లిదండ్రుల ఆవేదన..

విచారించి చర్యలు తీసుకుంటామని పిఓ హామీ

మెమోలు జారీ చేశాం అని ఆసుపత్రి సూపరింటెండెంట్ వివరణ..

మెమోలతో మా బిడ్డను తిరిగి తీసుకొస్తారా అని తల్లిదండ్రుల వేదన



**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :** భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి రాను రాను శిశువుల పాలిట యమపాషాలుగా మారాయనే అపవాదు మూటగట్టుకున్నా దానిని చెరిపి వేయడానికి ప్రత్యామ్నాయ

2వ పేజీలో...

## కాంగ్రెస్ కార్యకర్తల్లో నయా జోష్

(మొదటి పేజీ తరువాయి..)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7 మున్సిపాలిటీలు ఒక కార్పొరేషన్ కు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, వైరా, మధిర, కల్లూరు, ఏదులాపురం మున్సిపాలిటీలతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీలు, కొత్తగూడెం కార్పొరేషన్ కు ఎన్నికలు జరగనున్నాయి.. మరికొద్ది రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలను ఆ ఎన్నికలకు సన్నద్ధం చేయడంలో విజయవంతం అయ్యారని అంటున్నారు ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 71!! గ్రామ సర్పంచులను గెలుచుకొని ఉత్సాహంలో ఉన్న కార్యకర్తలకు రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగం మరింత బలాన్ని ఇచ్చినట్లు అయింది. సర్పంచ్ ఎన్నికల విజయ స్ఫూర్తితో మున్సిపాలిటీలను కైవసం చేసుకోవాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అయితే గ్రామపంచాయతీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అనేకచోట్ల కాంగ్రెస్ తో కలిసి పోటీ చేయలేదు. ఆయా గ్రామాలలో ఉన్న స్థానిక పరిస్థితులకు కనుకూలంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలతో, కొన్నిచోట్ల సింగిల్ గా, మరికొన్ని చోట్ల ఇతర పార్టీలతో తెలుగుదేశం పోటీ చేసింది. తెలుగుదేశానికి ఖమ్మం జిల్లాలో బలమైన క్యాడర్ ఉన్నది. అయితే ఆ కేడర్ ఉన్నప్పటికీ ఆ పార్టీకి నాయకత్వాలు లేమి స్పష్టంగా కనిపిస్తుంది. గత శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం ఓటు బ్యాంకు మొత్తం కాంగ్రెస్ కు అనుకూలంగా మారిపోయింది. రేవంత్ రెడ్డిని తమ వారే అని తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు భావిస్తున్నారు అందుకనే ఆ ఓటు బ్యాంకును తమకు అనుకూలంగా మలుచుకునేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఎత్తుగడ వేశారు. తెలుగుదేశం ఉనికిని లేకుండా చేసిన కేసీఆర్ ను దెబ్బతీసే ఉద్దేశంతో ఆ పార్టీకి చెందిన గద్దె ను కూల్చివేయాలని రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపుకు ఆ సభకు హాజరైన తెలుగుదేశం కార్యకర్తల నుండి అనూయ స్పందన లభించింది .అదేవిధంగా గత శాసనసభ ఎన్నికల్లో, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్, సిపిఐ పార్టీలు జట్టుగా పోటీ చేసిన సంగతి విధితమే. దీనివలన ఆ రెండు పార్టీలకు లబ్ది చేకూరింది. ఇదే పొత్తు సైతం మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికలలో కూడా కొనసాగే అవకాశాలు ఉన్నవి. ఈ నేపథ్యంలో ఆదివారం సిపిఐ శతాబ్ది ఉత్సవాల బహిరంగ సభలో రేవంత్ రెడ్డి పాల్గొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా చేసిన ప్రసంగం ఆ సభకు హాజరైన ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ఆదివారం జరిగిన ఈ రెండు సభలలో సీఎం రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారని కాంగ్రెస్ పార్టీతో పాటు ఇతర పార్టీల నాయకులు కూడా మాట్లాడుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇదే క్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలను సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తలతో ముంచెత్తారు. తన సహచర మంత్రులకు తెలియకుండా వారి దృష్టికి లేకుండా తాను ఏమీ చేయట్లేదని ఈ జిల్లాలో అత్యధిక అనుభవం ఉన్న తుమ్మల నాగేశ్వరరావు సలహాలను తీసుకుంటూ పాలన కొనసాగిస్తున్నానని రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా తుమ్మలతో తనకున్న అనుబంధాన్ని చెప్పారు. దీనివలన కూడా తెలుగుదేశం శ్రేణుల్లో కొత్త హుషారును కల్పించారు. అయితే ఈ క్రమంలోనే పాత కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తల్లో కొంత నిరాశ కూడా ఏర్పడింది కాంగ్రెస్ సభలో తెలుగుదేశాన్ని మెచ్చుకోవడం పట్ల కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు. అసలు తెలుగుదేశం ఏర్పడిందే కాంగ్రెస్ కు వ్యతిరేకంగా అని అలాంటి పార్టీపై కాంగ్రెస్ ఏళ్ల తరబడి పోరాటం చేసిందని అలాంటి పచ్చ పార్టీని సాక్షాత్తు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి పొగడటం ఏమిటని సభకు హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు గుసగుసలాడుకున్నారు. ఓట్ల రాజకీయాలంటే ఇలాగే ఉంటాయి బాబు అని మరికొందరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టుగా టీఆర్ఎస్ ను టార్గెట్ చేయడం, తెలుగుదేశం ఓటు బ్యాంకును తమకు అనుకూలంగా మలుచుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నం చేశారని మాత్రం చెప్పక తప్పదం లేదు



## స్టాఫ్ నర్సులే వైద్యులయ్యారు..

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాట్లు చేపట్టకుండా మరింత విమర్శల పాలవుతున్నారు ఆసుపత్రి యంత్రాంగం. ఈ అపవాదుకు ఇటీవల జరిగిన ఘటన మరింతగా ఆద్యం పోస్తుంది. ఈ మేరకు బాధిత తండ్రి నాగేశ్వరరావు ప్రభాతవార్తకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలానికి చెందిన కరటం నాగేశ్వరరావు భార్య రజిని నిండు గర్భిణీ. ప్రసవం నిమిత్తం ఈనెల 13వ తేదీన ఉదయం 8:30 నిమిషాలకు భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేరారు. సంక్రాంతి పండుగ వేళ కావడంతో ప్రసవం చేసే వైద్యులందరూ సెలవులో ఉన్నారని వైద్య సిబ్బంది తెలిపారు. కాగా వైద్య పరీక్షలు చేసి 14వ తేదీ తెల్లవారుజామున 4 గంటల 30 నిమిషాలకు స్టాఫ్ నర్స్ లే ప్రసవ వైద్యుల అవతారం ఎత్తి ప్రస్తుతం చేసేందుకు పూనుకున్నారు. తొలుసూరు కాన్పు కావడంతో గర్భిణి సాధారణ ప్రసవానికి సహకరించకపోవడంతో పెద్ద ఆపరేషన్ చేయమని వేడుకున్నా... మేము ఎన్నో కాన్పులు చేశాం... ఇవన్నీ మాకు మామూలు విషయమే... మేము చూసుకుంటాం అని సమాధానం ఇచ్చి... సాధారణ ప్రసవం కోసం గర్భిణీ స్త్రీని, పుట్టబోయే బిడ్డను చిత్రహింసలకు గురి చేశారని, చివరికి శిశువు తల మాత్రమే రావడంతో చిన్న ఆపరేషన్ చేసి ప్రసవం చేశారని, పుట్టిన శిశువు చలనం లేకుండా ఉన్నాడని, ఇదేమిటని కుటుంబ సభ్యులు అడగగా శిశువు ఆరోగ్య పరిస్థితి బాలేదని, వెంటిలేటర్ పై చికిత్స అందిస్తే ఆరోగ్యం మెరుగుపడుతుంది అని బదులు ఇచ్చారని నాగేశ్వరరావు తెలిపాడు. కాగా కాన్పు వెంటనే శిశువుని వెండిలేటర్ పై చికిత్స అందిస్తుండగా అప్పుడు వైద్యులు వచ్చి పరీక్షించారని, ఇప్పుడు శిశువు బాగానే ఉంది అని, ఊపిరి కూడా బాగానే ఆడుతుందని బదులు ఇచ్చి, 15వ తేదీ ఉదయం 7 గంటలకు శిశువు ఆరోగ్య పరిస్థితి క్షీణించిందని, ఉరుకులు పరుగులు పెడుతూ 7:30 నిమిషాలకు శిశువు మృతి చెందిందని తెలిపారని నాగేశ్వరరావు వాపోయాడు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ ను అడగగా విచారించి తగు చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే మెమోలు జారీ చేశామని వెల్లడించారని అన్నారు. నా బిడ్డ మరణించిన అనంతరం ఎవరికి ఏ మెమోలు జారీ చేస్తే మాత్రం ఉపయోగం ఏంటని... నిండు గర్భిణి ప్రసవ నొప్పులతో నరకం చూస్తున్న ఒక్క వైద్యులు కూడా వచ్చి పరీక్షించలేదని, నా బిడ్డ మరణానికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని నాగేశ్వరరావు వాపోయాడు. ఈ విషయాన్ని సోమవారం ఐటీడీఏ పిఒను కలిసి బాధను వెల్లబుచుకోగా తక్షణమే ఒక ప్రత్యేక బృందాన్ని పంపించి విచారణ జరిపించి కారకులపై చర్యలు తీసుకుంటానని పిఒ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

### వైద్యులకు, స్టాఫ్ నర్సులకు మెమోలు జారీ చేశాం : ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రామకృష్ణ

ఈ విషయమై భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ముదిగొండ రామకృష్ణను ప్రభాతవార్త వివరణ కోరగా.... జరిగిన ఘటన నా దృష్టికి వచ్చిందని, ప్రసవించిన అనంతరం శిశువుకు చలనం లేకపోవడంతో వెండి లేటర్ పై ఉంచి చికిత్స అందించగా కొంచెం చలనం వచ్చిందని, 48 గంటలు చికిత్స అందించామని, కానీ శిశువు ఆరోగ్య పరిస్థితి క్షీణించి మరణించింది అని బదులిచ్చారు. ఈ విషయమై సంబంధిత స్టాఫ్ నర్స్ లకు, వైద్యులకు మెమోలు జారీ చేయడం జరిగిందని, ఈ విషయంపై విచారిస్తున్నామని తెలిపారు.

## మహిళలను మహారాణులుగా చేసేందుకే ఇందిరా క్రాంతి అమలు

(మొదటి పేజీ తరువాయి..)

నిధులను కేటాయించిన విషయాలను గుర్తు చేశారు. టీఎస్ ఎం ఐ డి సి పరిధిలో ఇంకా 4.35 కోట్లు నిధులు పరికరాల కొనుగోలుకు సంబంధించి ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా స్థానిక వైద్యాధికారి కనకపూడి అనిల్ కుమార్ డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకురావడంతో పూర్తిస్థాయి వైద్య సేవలు అందేలా అవసరమైన పరికరాల కొనుగోలుకు సంబంధించి నివేదిక నివ్వాలని ఇలా కలెక్టర్ కమిషనర్ను ఆదేశించారు. అనంతరం పట్టణంలోని రెడ్డి గార్డెన్స్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పట్టణ మహిళా స్వయం సహాయక సంఘాల (మెప్మా) సభ్యులకు రూ .1.87 కోట్లవడ్డీ లేని రుణాల చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు పెద్దపీట వేసేందుకు వారిని ఆర్థికంగా ఎదిగేలా చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాల హయంలో స్వయం సహాయక సంఘాల ఏర్పాటు చేసి పావుల వడ్డీకే రుణాలను అందజేశామన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం మహిళలను మహిళా సంఘాలను పట్టించుకోలేదని, ఇందిరా క్రాంతి పథకాన్ని అమలు చేయని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం గా తాను మంత్రివర్గ సహచరులు అందరం కలిసి మహిళ స్వయం సహాయక సంఘాల బలోపేతానికి ఆర్థిక స్వావలంబన ను తీసుకురావడం ద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్న ఆలోచన చేపట్టిందన్నారు. దీనిలో భాగంగానే ఏడాదికి 20వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆలోచనలను సాధ్యం కాదంటూ విమర్శలు చేసిన వారికి దిమ్మతిరిగేలా రాష్ట్ర వ్యాప్తంగా మరో ఐదు వేల కోట్ల రూపాయలను పట్టణ మహిళా సంఘాలకు కూడా ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలను, సోలార్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసుకునేందుకు ప్రాధాన్యతను, పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసుకునే విధంగా ఆర్థిక తోడ్పాటును, ఆర్టీసీలో బస్సులను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలను కల్పించి ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపామని భట్టి పేర్కొన్నారు. పట్టణాల పరిధిలో ప్రత్యేకంగా మెప్మా కు అధికారులను నియమించి వివిధ వృత్తులలో శిక్షణ ఇవ్వడం ద్వారా వారిలో ప్రతిభను వెలికి తీసి బ్యాంకుల ద్వారా రుణాలను అందించి ఉత్పత్తులను తయారు చేసేందుకు అవసరమైన చిన్న మైక్రో ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పాట్లు చేసి ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే బాధ్యతలను ప్రభుత్వం చేపడుతున్నదని అన్నారు. ఇందిరా డైరీ ద్వారా మధిర ప్రాంతంలో మహిళలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ద్వారా పాడి పరిశ్రమను విస్తృతం చేసి దేశంలో అమూల్ తర్వాత అంతటి గొప్ప పాడి ఉత్పాదకతను సాధించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే రుణాలను తోడ్పాటును సద్వినియోగం చేసుకొని తపన పట్టుదలతో ప్రతి ఇంటి నుండి వ్యాపార వ్యవస్థ ఏర్పడేలా కుటీర పరిశ్రమలను పెంచుకోవాలని మహిళా మణులను ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కోరారు.

ప్రభుత్వం చేపడుతున్న మహిళ సాధికారత లక్ష్యం మేరకు ఇందిరా క్రాంతి పథకాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని మహిళలు పెద్ద ఎత్తున సంఘాల్లో చేరి ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేయాలని ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం అయితే రాష్ట్ర భవిష్యత్తు తో పాటు దేశానికి మహిళా శక్తి వెన్నెముకగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, హస్త కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యం, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, జిల్లా వైద్యాధికారి డా. రామారావు డి సి హెచ్ ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, మెప్మా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు...

పువ్వాడ అజయ్ కుమార్ వారికి గులాబీ కండువా లు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈమధ్య జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక సీట్లు సాధించిందని ప్రజల్లో ఆదరణ పెరిగిందని మరల కేసీఆర్ ప్రభుత్వమే కోరుకుంటున్నారని అజయ్ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన అబద్ధపు హామీలు నెరవేర్చలేక పోయిందని అన్నారు. దీంతో కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి వెళ్లలేక పోతున్నార ని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ కు ఉన్న ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ లోకి చేరుతున్నామని కాంగ్రెస్ కు చెందిన నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు, బిఆర్ఎస్ వైరా మండల పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దేల రవి, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మాదినేని ప్రసాద్, మేదరమెట్ల రాము, వజినేపల్లి చక్రవర్తి, ఏదునూరి శ్రీను, వేముల రవి, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్, వేముల శివ క్రీష్ణా, దేవళ్ళ శ్రీను, తమ్మిశెట్టి నరేష్, బత్తుల ఉపేందర్, వల్లేపు శ్రీను, వేముల శ్రీను, బందారు శ్రీనివాస్, తిరుపతి రవి, పల్లపు రాంబాబు, దేవళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు



# సేవకులు అందరూ ఐక్యతతో మెలగాలి

### మత మార్పిడి కాదు మనసు మార్పిడిపాస్టర్ లాజరస్

*కారేపల్లి జనవరి 19 ప్రభాతవార్త*



సేవకులుగా మనం ఎలా నడవాలి ఇతరుల పట్ల ఎలా ఉండాలి అని తెలుసుకుంటూ సేవకులు అందరూ ఐక్యతతో మెలగాలని పాస్టర్ లాజరస్ అన్నారు. సింగరేణి మండలంమోట్ల గూడెం గ్రామంలో పాస్టర్ బాబురావు ఆధ్వర్యంలో సోమవారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగావాక్య పరిచర్య లాజరస్ మాట్లాడుతూ సేవకులు పరస్పరం సహకారంతో మెలగాలి అన్నారు. ఈరోజుల్లో చాలామంది మతమార్పిడు అని అపార్థం చేసుకుంటున్నారు మతం మారటానికి అంత తేలిగ్గా ఎవరూ లేరు. కేవలం వారి మనసు మార్పిడి మాత్రమే జరుగుతుందన్నారు. ఎవరిని ఇబ్బంది పెట్టాలని ఎవరి మనోభావాలను దెబ్బతీయాలని ఆలోచన సేవకులకు లేదని అన్నారు. మనమందరము మానవత్వం కలిగిన వాళ్ళం మన చేతనైన వంతు ఇతరులకు సహాయ సహకారాలు అందిస్తూ ఉండాలి తప్ప కులము మతము అనేది లేకుండా ఏ భేదము లేదని ఏసుప్రభువు సందేశం ఇచ్చినట్లు తెలిపారు. కులమత బేధము లేదు ప్రయాసపడి భారం మూసుకుని సమస్త జనులారా నా యొద్దకు రండి అన్నాడు అదే మేము బోధిస్తూ వాచిజ్ఞానం చేసామన్నారు. ఈ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు తన్నీరు మధుసూదన్ రావు మండల సెక్రెటరీ విలియం కేరి ట్రెజర్ మోజస్ గౌరవ అధ్యక్షులు పాలరాజుఅకౌంటెంట్ జాషువా బాల కిషన్ లివిస్టన్ ఉపేందర్ శాంతయ్య జయరాజు సుదర్శన్ త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు పని కల్పించి ఆదు కుంటాం

### కెప్టెన్ బంజర సర్పంచ్ అరెం అచ్చమ్మ

*కామేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:*

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధి హామీ పథకం కింద పేదలకు పని కల్పించి ఆదుకోవడం జరుగుతుందని కామేపల్లి మండలం కెప్టెన్



బంజర సర్పంచ్ అరెం అచ్చమ్మ అన్నారు. సోమ వారం కెప్టెన్ బంజర గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి కూ లీకి చేతినిండా పని కల్పించి కడుపు నిం డా అన్నం పెట్టడం జరుగుతుందన్నారు. పేదరిక నిర్మూలనకు, కూలీలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు, ఆర్థి కంగా బలోపేతం చేసేందుకు కృషి చేయ డం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కుంజ పవన్ కళ్యాణ్, స్థానిక పంచాయతీ కార్యదర్శి జర్పల రామ్ లాల్, మాజీ సర్పంచ్ అరెం రవి, ఫీల్డ్ అసిస్టెంట్ మూతి శ్రీను, ఉపాధి కూలీలు, ముఠామేస్త్రిలు, గ్రామస్తులు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్థాయి నుండి బిజెపి పార్టీ బలోపేతం

### కాంగ్రెస్ ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేయాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్, భాగం రంగారావు

*కామేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:*

భారతీయ జనతా పార్టీని గ్రామ, బూత్ స్థాయి నుండి బలోపేతం చేయడం జరు గుతుందని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్,



భాగం రంగారావు అన్నారు. సోమవారం కామేపల్లిలో మం డల పార్టీ అధ్యక్షులు జర్పల రామారావు అధ్యక్షతన నిర్వహించిన మండల సమా వేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. రానున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పార్టీ అభ్యర్థులు బరిలో నిలుస్తారని తెలిపారు. పార్టీ విజయానికై పార్టీ శ్రేణులు ఇప్పటి నుండే సైనికులా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్ర భుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవే ర్చడంలో విఫలమయిందని ఆరోపించారు. మాయమాటలతో కాలయాపన చేస్తూ ప్ర జలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా యువ నేత దారావత్ సురేష్, జిల్లా నాయకులు వేముల వెంకట్, జాలే శ్రీను, మండల నాయకులు రాయల రమణయ్య, మల్లెంపాటి బస్వయ్య, బాధ వత్ రాము, దారావత్ బాలకృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

### కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు

### పుచ్చకాయల వీరభద్రం యాదవ్

*కామేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులుపుచ్చకాయల వీరభద్రం యాదవ్ స్పష్టం చేశారు. కామేపల్లి మండలం తాళ్ల గూడెం



గ్రామంలో సోమవారం ఆయన విలేకరు లతో మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందుతున్న బట్టి విక్రమా ర్క పై ఉద్దేశపూర్వకంగా ఓ పత్రిక తప్పు డు కథనాలు రాయడం బాధాకరమన్నా రు. బొగ్గు గనుల వేలం పాటకు సంబం ధించి అసత్య కథనం రాయడం దుర దృష్టకరమన్నారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పదవి ఉన్న లేకపోయినా నిత్యం ప్రజల మధ్య ఉంటూ కష్టసుఖాల్లో వారికి అండగా నిలబడుతున్న మచ్చలేని నాయకుడిపై తప్పుడు కథనాలు రాయ డం శోచనీయమన్నారు. ఇప్పటికైనా డి ప్యూటీ సీఎం కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోసారి తప్పుడు కథ నాలు రాస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదనీ ఆయన హెచ్చరించారు.




# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*దుమ్ముగూడెం . ప్రభాతవార్త*

మండల పరిధిలోని చిన్న బండిరేవు గ్రామానికి చెందిన బండి రమేష్ (33) అనే వ్యక్తి ఈనెల 12వ తేదీన పురుగుమందు సేవించి ఖమ్మంలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు కుటుంబ కలహాలతో పురుగుమందు సేవించి అపస్మారక స్థితిలో ఉన్న రమేష్ ను చికిత్స నిమిత్తం భద్రాచలం తరలించగా అక్కడ నుండి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం మమత హాస్పిటల్ కు తరలించారు కాగా అతను ఆరోగ్య పరిస్థితి విషమి ంచడంతో మృతి చెందాడు మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఏఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# ఇంటికో మహిళ ఊరికో బండితోకదిలి రావాలి

### హైదరాబాద్ లో జనవరి 2528 వరకు 14వ జాతీయ మహాసభలు

### జనవరి 25న ఎన్టీఆర్ గ్రౌండ్లో భారీ బహిరంగ సభ

### ఐద్వా జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

*వైరా టౌన్ జనవరి 19 (ప్రభాతవార్త)*

ఐద్వా జాతీయ మహాసభ సందర్భంగా జనవరి 25న హైదరాబాద్ లోని ఎన్టీఆర్ గ్రౌండ్లో నిర్వహించే బహిరంగ సభకు ఇంటికో మహిళా ఊరికో బండితో కదిలి రావాలని ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, డివిజన్ నాయకురాలు మచ్చా మణి కోరారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆకాంక్షి స్తూ ఐద్వా వైరా డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య నగర్ లో మహిళలకు ముగ్గుల పోటీలు, పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జెండాను ఐద్వా సీనియర్ నాయకురాలు పెద్దమళ్ళ పద్మ తిలకం ఎగురవేశారు. ఐద్వా జాతీయ మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో గుడిమెట్ల రజిత, మచ్చా మణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో మొదటిసారి జనవరి 25 నుంచి 28 వరకు ఐద్వా జాతీయ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. జనవరి 25న ఎన్టీఆర్ స్టేడియంలో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుంచి మహిళలు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. మహిళల హక్కులు, విద్య, భద్రత, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు తదితర మహిళల అనేక సమస్యలపై ఐద్వా సమరశీల పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత



మహిళలు, మైనార్టీలు, దళితులు, అట్టడుగు వర్గాలకు భద్రత కరువైందని, మహిళలు, యువతులపై వేధింపులు, హత్యలు, లైంగిక దాడులు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐద్వా జాతీయ మహాసభకు జాతీయ నాయకులు బృందాకారత్, అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీమతి టీచర్, మరియం దావలె, జాతీయ నాయకులు ఎస్. పుణ్యవతి, సుధా సుందర రామన్ హాజరవుతారని, మహిళలు భారీగా హాజరై మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ నాయకులు తోట కృష్ణవేణి, బాణాల వెంకట్రావమ్మ, భూక్యా విజయ, చావా కళావతి, మాదినేని రజిని, తాటి కృష్ణకుమారి, తోట పద్మావతి, దేవబత్తిని లక్ష్మి తులసి, లైన్స్ క్లబ్ సభ్యురాలు మాదినేని సునిత, కోటేరు మాధవి, ఎనమద్ది సక్కుబాయి, మాయా సింగ్, గుండ్ల కళ్యాణి, నక్క పద్మజ, మాదినేని పద్మ, కుదురుపాక నాగమణి, ఇమ్మడి శైలజ, పొనుగుమాటి అఖిల, మోనిక, రోజా, భావన, సాహితి, నాళ్ల మాధవి, రత్నకుమారి, విజయ, కుమారి, మహేశ్వరి, వసంత పాల్గొన్నారు

# ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలి

### రికార్డుల నిర్వహణలో నిరక్ష్యం చేయవద్దుఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్

*కారేపల్లి జనవరి 19 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలలో ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయాలని పంచాయతీ రికార్డుల నిర్వహణలో నిరక్ష్యం వహించవద్దని మండల పంచాయతీ అధికారి రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సోమవారం సందర్శించి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపి వో మాట్లాడుతూ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రధాన వీధుల్లో చెత్తాచెదారం లేకుండా చూడడంతో పాటు ఇళ్లలో నీరు బయటకు రాకుండా చూడాలన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంట ఉండేలా చూడాలన్నారు. గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని రికార్డులు, ప్రధానంగా అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించినవి, సక్రమంగా నిర్వహించాలన్నారు. గ్రామంలో జరిగే వివాహాలు, జననాలు, మరణాల రికార్డులను పంచాయతీ ఆధ్వర్యంలో నమోదు చేయాలన్నారుగ్రామంలోని వ్యక్తిగతఆస్తుల మ్యుటేషన్ (పేరు మార్పిడి)పై పంచాయతీ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. పంచాయతీ సమావేశాలతీర్మానాలను ప్రొసీడింగ్ బుక్లో నమోదు చేయాలని ఈ పుస్తకం ప్రజల తనిఖీకి అందుబాటులో ఉండాలన్నారు .సాధారణ పరిపాలన



విధులైన అకౌంట్లు, రికార్డులను సకాలంలో నిర్వహించడం కార్యదర్శి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్ర అనిల్ కుమార్ సిబ్బంది తదితరులు ఉన్నారు




# రోటరీ క్లబ్ భద్రాచలం ఆధ్వర్యంలో మెడికల్ విద్యార్థినికి ఆర్థిక సహాయం

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :**

రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం (26439) ఆధ్వర్యంలో "సేవే మన ధర్మం" అనే రోటరీ స్ఫూర్తిని ప్రతిబింబిస్తూ, ఆర్థికంగా వెనుకబడిన మెడికల్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందించారు. పునుగుపాటి మనస్విని ఇటీవల నిర్వహించిన నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, కామారెడ్డి లో ఫ్రీ ఎంబీబీఎస్ సీటు పొందింది. ఫ్రీ సీటు అయినప్పటికీ హాస్టల్, పుస్తకాలు, మెస్ మరియు ఇతర అవసరాల కోసం వచ్చే ఖర్చులను దృష్టిలో ఉంచుకొని, రోటరీ క్లబ్ భద్రాచలం సోమవారం రూ. 31,116ల ఆర్థిక సహాయాన్ని ఆమెకు అందించింది. విద్యార్థిని తండ్రి భవ్య రెసిడెన్సీ లో సూపర్‌వైజర్‌గా పనిచేస్తూ పరిమిత ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తున్న పరిస్థితిని గమనించి, ఈ అంశాన్ని క్లబ్ సమావేశంలో చర్చించి, సభ్యుల సహకారంతో సహాయం అందించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ ఆర్థిక




సహాయ కార్యక్రమం ప్రెసిడెంట్ వి. వరలక్ష్మి ౹ నాయకత్వంలో, ట్రెజరర్ శ్రీ హరి ప్రసన్న కుమార్, ప్రెసిడెంట్ ఎలెక్ట్ అజీమ్, అసిస్టెంట్ గవర్నర్ పి పి. మహాలక్ష్మి ౹, ప్రోగ్రాం చైర్మన్ రోటరీన్ కోత రామకృష్ణ, అలాగే పూర్వ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి





వారి ఉత్సవమూర్తులను చిత్రకూట మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థానం అర్చకుడు అమరవాది మధుసూదనాచార్యులు... శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షింతలు పంపిణీ చేశారు.

# ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో యంత్రాల పంపిణీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో యంత్రాల పంపిణీ

**- గత ప్రభుత్వంలో వ్యవసాయంత్రాల ఊసే లేదు**

**- పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**



**బూర్గంపహాడ్,ప్రభాతవార్త:** ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుకి సాయంగా యంత్రాలు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కానీ మరలా ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో రైతులకు యంత్రాలు పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదని పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం అభివృద్ధి కొరకు వివిధ రకాల యంత్ర పరికరాలను మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏడిఏ తాతారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ వ్యవసాయ యాంత్రీకరణలో మంజూరైన 94 వివిధ రకాల యంత్ర పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో ఏనాడు రైతులకు అవసరమైన యంత్రాలు పంపిణీ చేయలేదని అన్నారు. ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతిలో మరింత దిగుబడి సాధించేందుకు ఈ పథకాన్ని పునః ప్రారంభించామని తెలిపారు. రైతన్నకు అవసరమైన వరి స్ట్రాబెలర్ట్, రోటవేటర్, కల్టివేటర్, 2ఎంపి ప్రోప్స్, పవర్ టిల్లర్స్, పవర్ స్ప్రేయర్, బ్రష్ కట్టర్, వివిధ రకాల పరికరాలను అందించామని తెలిపారు. ఈ యంత్రాల వలన శ్రమ తగ్గి, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో రైతులు పంటలు పండించి ఎక్కువ ఆదాయం పొందుతారని పేర్కొన్నారు. గతంలో జంతువుల మీద ఆధారపడి వ్యవసాయం సాగించారని, అప్పట్లో ఇంటి అవసరాల వరకే పండించి అంతటితోనే సరిపెట్టుకునేవారని, ఈ యంత్రాల వలన ఒక విప్లవాత్మకమైన మార్పు సంభవిస్తుందన్నారు. సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక యంత్రాలను వినియోగించుకోవడం ద్వారా రైతులు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. యంత్రాల వల్లన కూలీల కొరతను అధిగమించేందుకు ఈ యాంత్రిక పరికరాలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జములారెడ్డి, వ్యవసాయ శాఖ మండల అధికారి ఆర్ శంకర్, ఏఈవోలు శృతి, నాగవైష్ణవి, పవన్ కుమార్, రైతులు గాదె నర్సి రెడ్డి, కైపు సుబ్బిరామిరెడ్డి, భజన నాగం, తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్‌సిని ప్రకటించి అమలు చేయాలి

**దుమ్ముగూడెం. ప్రభాతవార్త :**

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని పిఆర్సి ని ప్రకటించి వెంటనే అమలు చేయాలని టి పి టి ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండల పరిధిలోని ఆర్లగూడెం ఆశ్రమ పాఠశాల వద్ద టీపీటీఎఫ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఉద్యోగ బీమా చెల్లించాలని హెల్త్ కార్డులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు రవి రామ్ చంద్ అంజి తదితరులు పాల్గొన్నారు.




## రామాలయంలో నిత్య అన్నదాన నిమిత్తం విరాళం

**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానం నిమిత్తం అశ్వాపురం కు చెందిన ఇస్లావత్ నాగ, కమలా దంపతులు రూ. 1,00,116లు విరాళంగా అందజేశారు. సోమవారం శ్రీ స్వామివారి దర్శనార్థం విచ్చేసిన వీరు ఈ విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు దర్శనం ఏర్పాట్లు గావించారు.

## టిఆర్ఎస్ పార్టీ జెండా దిమ్మలను గద్దెలను కూల్చివేయమనటం రాజ్యాంగ విరుద్ధం

**- ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ఖండించిన మానే రామకృష్ణ**

**భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ హింసను దౌర్జన్యాలను ప్రోత్సహిస్తున్నట్లుగా బిఆర్ఎస్ పార్టీ గద్దెలను జెండా దిమ్మలను కూల్చి వేయమంటూ మాట్లాడడం తీవ్ర ఇబ్బంది కరం అని బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఉద్యమ పార్టీగా అనేక పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన బి ఆర్ ఎస్ పార్టీ జెండా దిమ్మలను గద్దెలను కుల్చుమని బాధ్యత గల ముఖ్యమంత్రి పదవిలో ఉండి రేవంత్ రెడ్డి ఆ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. గత 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలకు మీరు ఇచ్చిన 420 హామీలు ఆరు గ్యారంటీలు గడిచిన రెండు సంవత్సరాలలో ఏ ఒక్క హామీని అమలు చేయకుండా మీరు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నారని, స్థానిక సంస్థ ల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ కి మంచి ప్రజాదరణ ఇచ్చి 45 శాతం గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని, ఈ విజయాన్ని చూసి మీరు తట్టుకోలేక జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీపై అవాక్కులు చవాకులు పేలటం సమంజసం కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజలు స్వేచ్ఛగా శాంతియుతంగా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది కాబట్టి మీరు అది మరచి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరింత బుద్ధి చెబుతారని, అదేవిధంగా 2029 శాసనసభ ఎన్నికల్లో మీ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, భవిష్యత్ రాజకీయాలు బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు పట్టం కడతారని జోష్యం చెప్పారు.

# ఈ నెల 21న పెద్దమ్మగుడి దేవస్థానంలో టెండర్‌కం బహిరంగ వేలములు

పాల్వంచ టౌన్, జనవరి 19 (ప్రభాతవార్త):



కేశవాపురం-జగన్నాథపురం గ్రామ పరిధిలోని కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో ఈ నెల 21న టెండర్‌కంబహిరంగ వేలములు నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు పాలకమండలి ఒక ప్రకటనలో తెలిపారు.జనవరి 06,2026 మధ్యాహ్నం 2.00 గంటల నుండి దేవస్థానానికి చెందిన కొత్త కాంప్లెక్స్‌లోని షాపులు నెం.1,2,3 అలాగే పాత కాంప్లెక్స్‌లోని షాపులు నెం.3,4లకు సంబంధించి లైసెన్సు హక్కులు టెండర్‌కం బహిరంగ వేలం ద్వారా కేటాయించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా భక్తులు సమర్పించిన చీరలను ప్రోగుచేసుకునే లైసెన్సు హక్కు, పూలు-పూలదండలు అమ్ముకునే హక్కు,ఫోటోలు తీసుకునే లీజు హక్కులు,అలాగే దేవస్థానం తరపున ప్రోగుచేసిన 3,000 చీరల అమ్మకానికి సీల్డ్ టెండర్‌కంబహిరంగ వేలం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇక దేవస్థాన అవసరాల నిమిత్తం ఒక సంవత్సర కాలపరిమితికి గాను వివిధ వస్తువుల సప్లై/ఏర్పాట్లు/పనుల కోసం సీల్డ్ కొటేషన్లు కోరుతున్నట్లు తెలిపారు. ఈ కొటేషన్లు దేవస్థాన కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, పూర్తిచేసిన కొటేషన్లను నిర్ణీత తేదీలో కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్‌లో వేయాల్సి ఉంటుందని సూచించారు.

**- కొటేషన్లు కోరుతున్న అంశాలు:**

పూలదండలు,పూలు సప్లైటికెట్ బుక్స్,వాల్ పోస్టర్లు తదితర ప్రింటింగ్, వస్త్రాల సప్లై,ఎలక్ట్రికల్,సామాగ్రి సప్లై,ప్లంబింగ్ సామాగ్రి సప్లై, స్టేషనరీ, సామాగ్రి సప్లై, పాలు, పెరుగు సప్లైఫ్లెక్సీలు, బ్యానర్లు ప్రింటింగ్, కూరగాయల సప్లైకవర్లు, బ్యాగులు,క్యారీ బ్యాగులులడ్డు బాక్సులు, ఫోటో ఫ్రేమ్స్ ప్రింటింగ్ సప్లైలైటింగ్, సౌండ్ సిస్టమ్ ఏర్పాట్లు. ఈ కొటేషన్లు జనవరి 21,2026న మధ్యాహ్నం తెరిచి ఖరారు చేయబడతాయని తెలిపారు. ఇతర వివరాలకు దేవస్థాన కార్యాలయాన్ని సంప్రదించాలని దేవస్థాన అధికారులు కోరారు.

# ఈశాన్య రాష్ట్రంలో తెలుగోడి సత్తా

**- పాల్వంచ విద్యార్థికి అస్సాం రాష్ట్ర అత్యున్నత అజ్మల్ ఫౌండేషన్ అవార్డు**

పాల్వంచ టౌన్, జనవరి 19(ప్రభాతవార్త):




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన బుగ్గె ప్రిన్స్ సాల్మన్ రాజ్ కుమార్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ప్రతిభ చాటుతూ అస్సాం రాష్ట్రంలో అత్యున్నత గౌరవాన్ని అందుకున్నాడు. ఎన్‌టిఎ జేఈఈ ప్రవేశ పరీక్ష ద్వారా బీటెక్‌లో చేరిన రాజ్ కుమార్, ఇంజనీరింగ్ ఫలితాల్లో టాపర్‌గా నిలిచి తెలంగాణ రాష్ట్రానికి,ముఖ్యంగా పాల్వంచకు గర్వకారణంగా నిలిచాడు. అస్సాం రాష్ట్రం సిల్చార్లో సోమవారం నిర్వహించిన అస్సాం విశ్వవిద్యాలయం గ్రాడ్యుయేషన్ దినోత్సవ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజీవ్ మోహన్ పంత్ చేతుల మీదుగా రాజ్ కుమార్ స్వర్ణ పతకంతో పాటు అస్సాం రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన అజ్మల్ ఫౌండేషన్ అవార్డును అందుకున్నాడు.హైస్కూల్ విద్యను పాల్వంచలోని డీ.ఏ.వి స్కూల్లో,ఇంటర్మీడియట్ విద్యను విజయవాడలోని నారాయణ కళాశాలలో పూర్తి చేసిన రాజ్ కుమార్,అనంతరం అస్సాం విశ్వవిద్యాలయంలో బీటెక్ కంప్యూటర్ సైన్స్‌లో చేరి ఈ అరుదైన ఘనతను సాధించాడు.రాజ్ కుమార్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కొత్తగూడెం మైనింగ్ విభాగాధిపతి బుగ్గె కరుణ్ కుమార్ కుమారుడు. ఈశాన్య రాష్ట్రంలో తెలుగోడి సత్తాను చాటుతూ,కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో బంగారు పతకం సాధించిన తెలంగాణ విద్యార్థిగా రాజ్ కుమార్‌కు అన్ని వర్గాల నుంచి అభినందనల వెల్లువ కొనసాగుతోంది.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు...

**- పోలీస్ అధికారులంతా బాధ్యతగా పనిచేయాలి**

**- రాబోయే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కృషి చేయాలి...**

**- నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్, జనవరి 19 ప్రభాతవార్త:




జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు గల కాన్ఫరెన్స్ హాల్ నందు ఎస్పీ రోహిత్ రాజు జిల్లాలోని పోలీసు అధికారులతో సోమవారం నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ... రాబోయే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వర్తించాలని సూచించారు.ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికల నియమావళిని అనుసరించి పటిష్టమైన ప్రణాళికను తయారు చేసుకోవాలని సూచించారు ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన చర్యలు చేపట్టాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు ర్యాలీలు, సభలకు అనుమతి తీసుకోవడం తప్పనిసరని,ఎవరైనా ఉల్లంఘిస్తే వారిపై చర్యలు తప్పవని తెలిపారు.

**- పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి...**

జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల ఫైళ్లను ఎస్పీ స్వయంగా పరిశీలించారు.న్యాయాధికారులతో సమన్వయంతో కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కోరారు.ప్రజలు సైబర్ క్రైమ్స్ బారిన పడి తమ డబ్బును కోల్పోకుండా,నిత్యం అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.రౌడీ షీటర్లు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి రవాణా,మట్కా,పేకాట,కోడి పందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.గంజాయి హాట్ స్పాట్స్ నందు నిత్యం పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖిఅరైవ్ అ లైవ్‌ఖి కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఫోక్సో కేసుల్లోని నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పి చంద్రభాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి,సైబర్ క్రైమ్స్ డిఎస్పీ అశోక్, సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కరివారిగూడెం, గుండ్లరేవు గ్రామాల్లో నర్సరీలు ప్రారంభం

జూలూరుపాడు, ప్రభాతవార్త, జనవరి 19:



మండల పరిధిలోని కరివారిగూడెం, గుండ్లరేవు గ్రామ పంచాయతీల్లో మొక్కల పెంపకం కోసం సోమవారం ప్రత్యేకంగా నర్సరీలను ప్రారంభించారు. కరివారిగూడెం గ్రామ పంచాయతీలో పంచాయతీ సర్పంచ్ బోడ దుర్గా భీమారావు, ఉప సర్పంచ్ వీర్ల నరసింహారావు, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. గుండ్లరేవు గ్రామ పంచాయతీలో పంచాయతీ సర్పంచ్ భూక్య చంద్రబాబు, ఉప సర్పంచ్ బానోతు రామకృష్ణ, వార్డు సభ్యులు పనులు ప్రారంభించారు. ఇంటి ఆవరణతో పాటు పాఠశాల, పంచాయతీ కార్యాలయ భవనం, రహదారుల వెంట, చెరువు కట్టలు, పొలం గట్లపై నాటేందుకు ఉపయోగకరంగా ఉండే మొక్కలను నర్సరీలో పెంచడం జరుగుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు దుగ్గినేని రామనాథం, చల్లగుండ్ల సత్యనారాయణ, భూక్య రవి, గుగులోతు రమేష్, తెల్లం వెంకటేశ్వర్లు, భద్రు, చీకటి రామయ్య, దుగ్గినేని రామనాథం, వార్డు సభ్యులు సీతారాం, అనిల్ కుమార్, కుమారి, లక్ష్మీ మ్రనారాయణ, శ్రీలత, సరిత, పంచాయతీ కార్యదర్శులు శామిలి, కార్తీక్, టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్ హరికిషన్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# గిరిజనులకు సత్వర న్యాయం జరిగేలా అధికారులు చొరవ చూపాలి

**- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్**



**భద్రాచలం ప్రభాతవార్త :** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి ఎంతో నమ్మకముతో వారి సమస్యలను విన్నవించడానికి వచ్చే గిరిజనులకు సత్వరమే న్యాయం జరిగేలా అలాగే ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ సంబంధిత యూనిట్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ సమావేశం మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ గిరిజన దర్బార్లో వివిధ సమస్యలపై అర్జీలు పెట్టుకున్న గిరిజనుల సమస్యలు పరిష్కరించి సంబంధిత దరఖాస్తులను యూనిట్ అధికారులు రిపోర్టును గ్రామాల వారీగా ఐటీడీఏ కార్యాలయంలో అందజేయాలని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు, స్వయం ఉపాధి పథకాల రుణాల కొరకు, పట్టా భూములకు రైతుబంధు రుణాల కొరకు, తమ పంట పొలాలలో సోలార్ విద్యుత్ కనెక్షన్ ఇప్పించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, ట్రైకర్ రుణాలు ఇప్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం అందించుట కొరకు, గిరిజన గ్రామాలలో వ్యవసాయ భూములకు కరెంటు, బోరు, మోటారు ఇప్పించుట కొరకు, మరియు నూతనంగా చేపల సొసైటీలు ఏర్పాటు చేసుకొనుట కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ పెన్షన్ల కొరకు, అలాగే ఇంటర్ క్యాస్ట్ మ్యారేజ్ సంబంధించిన ప్రోత్సాహకాలు ఇప్పించుట కొరకు, ఇందిరమ్మ ఇండ్లలో సౌకర్యాలు కల్పించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్లో గిరిజనులు సమర్పించిన అర్జీలు అన్ని సంబంధిత యూనిట్ అధికారులు గ్రామాల వారీగా ఆన్లైన్లో పొందుపరచి, అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏ డి ఎం హెచ్ ఓ సైదులు, ఏపీఓ పవర్ వేణు, ఉద్యానవనాధికారి ఉదయ్ కుమార్, పి వి టి జి అధికారి గన్యా, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీ మ్రనారాయణ, డి ఎం జిసిసీ సమ్మయ్య, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ ఈ ఓ లింగ నాయక్, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ అనసూర్య, ఎల్ టి ఆర్ డి టి నాగేశ్వరరావు, హౌసింగ్ ఏఈ హేమంత్ మరియు గొంది వెంకటేశ్వర్లు, జయరాజ్, మోహన్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాల ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా పథకాలు అమలు జరగాలి

- పేదరిక నిర్మూలనలో మహిళల పాత్ర కీలకం
- వడ్డీలేని రుణాలు మహిళా సాధికారతకు బాటలు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం, జనవరి 19 ప్రభాతవార్త:





మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించినప్పుడే సమాజం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తుందని, పేద కుటుంబాలు ఆర్ధికాభివృద్దివైపు అడుగులు వేస్తాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు చెందిన డ్వాక్రా సంఘాల మహిళలకు ఆయన వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం 864 పట్టణ స్వయం సహాయక సంఘాలకు సంబంధించి రూ. 2,88,35,377ల విలువైన మెగా చెక్కును ఆయన మహిళా ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ..మహిళలు పొదుపుతో పాటు చిన్నతరహా పరిశ్రమలు, వ్యాపారాల ద్వారా ఆర్థికంగా ఎదగాలని, ఇంటి అవసరాలకు, సొంత అవసరాలకు మంజూరైన రుణాన్ని వినియోగించ్చోద్దని సూచించారు. పూర్తిస్థాయిలో రుణాలు పంపిణి చేసి మహిళలకు భరోసా కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 60 డివిజన్ల నుంచి పెద్ద ఎత్తున హాజరైన మహిళా సంఘాల సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో డి మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిఎమ్ఎస్ రాజేష్, కొత్తగూడెం, పాల్వంచ మున్సిపల్ మేనేజర్లు రవీందర్, ఎల్ వి సత్యనారాయణ, టిఎల్ఎఫ్ బాధ్యులు ఎంఏ సబీరాబేగం, భారతి, ప్రవల్లిక, స్వరూప, మాజీ కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వరరావు, భూక్యా శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, నాయకులు వాసిరెడ్డి మురళి, కొమరి హన్మంతరావు, జక్కుల రాములు, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, నేరెళ్ల రమేష్, గణేష్, కొమారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్

లక్ష్మీదేవిపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:





మండలంలోని శేషగిరి నగర్ గ్రామ పంచాయతీ నూతన పాలకవర్గం సర్పంచ్ గొగ్గల కృపారేచల్ సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ను మర్యాద పూర్వకంగా కలిచారు. ఈ సందర్భంగా ఎస్పికి పూల గుచ్చెం అందజేశారు. అనంతరం కొత్తగూడెం వన్ టౌన్ ఎస్ హెచ్ వో ఎం కరుణాకర్ ను సైతం మర్యాద పూర్వకంగా కలిచారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుండి సీఎం కప్ క్రీడా పోటీలు

చుంచుపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సీఎం క్రీడా పోటీల్లో భాగంగా క్లస్టర్ స్థాయి క్రీడా పోటీలు ఈనెల 20 నుండి 23వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందులో భాగంగా చుంచుపల్లి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి బాలాజీ, ఎంపీడీవో సుభాషిని, తహసిల్దార్ కృష్ణ సంయుక్త ప్రకటనలో తెలిపారు. చుంచుపల్లి క్లస్టర్, ప్రశాంతినగర్ క్లస్టర్ స్థాయి పోటీలు 20, 21వ తేదీల్లో సెయింట్ జేవియర్, భారత్ పబ్లిక్ స్కూల్లో జరుగుతాయని, రుద్రంపూర్ క్లస్టర్ స్థాయి పోటీలు ఈనెల 22, 23 తేదీల్లో రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరగనున్నట్లు తెలిపారు గతంలో సీఎం కప్ హోటల్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న క్రీడాకారులు ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చు అని కోరారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహణ

- 15 ఏళ్ల తర్వాత మధుర జ్ఞాపకాల పునర్మిళనం

పాల్వంచ టౌన్,జనవరి 19,ప్రభాతవార్త:





భద్రాచలంలోని లిటిల్ ఫ్లవర్ విద్యాసంస్థలులో 2010–11 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు దాదాపు 15 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తమతో పాటు చదువుకున్న పాత మిత్రుల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ, కలిసి గడిపిన విద్యార్థి జీవితాన్ని స్మరించుకున్నారు.ఈ స్థాయికి చేరుకోవడానికి మార్గదర్శకత్వం చేసిన విద్యాసంస్థల చైర్మన్ మాగంటి బుజ్జి గారికి పూర్వ విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు మాగంటి సూర్యం గారి సేవలను కొనియాడారు. తమ అభివృద్ధిలో ఉపాధ్యాయుల కృషి అమూల్యమైందని పూర్వ విద్యార్థులు కృతజ్ఞతతో పేర్కొన్నారు.15 ఏళ్ల ప్రయాణం అనేక అనుభూతులను మిగిల్చిందని, ప్రస్తుతం ఒక్కొక్కరు వివిధ రంగాల్లో, వివిధ హోదాల్లో స్థిరపడి ఉన్నారని ఈ వేదిక ద్వారా తెలిపారు. చాలా కాలం తర్వాత కలుసుకోవడం, చాలామంది వివాహ జీవితం గురించి అనుభవాలను పంచుకోవడం ఎంతో ఆనందంగా సాగిందని తెలిపారు.అలాగే, ఎవరికైనా కష్టకాలం వచ్చినప్పుడు అందరూ ఒక్క వేదికపై నిలబడి పరస్పరం సహాయ సహకారాలు అందించాలనే సంకల్పాన్ని పూర్వ విద్యార్థులు వ్యక్తం చేశారు. ఈ మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సమ్మేళనాలు కొనసాగించాలని చైర్మన్ మాగంటి బుజ్జి పిలుపునిచ్చారు.




## జిల్లా కేంద్ర గ్రంథాలయానికి కొల్లి వితరణ

కొత్తగూడెం టౌన్, జనవరి 19 ప్రభాతవార్త:



జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం ఆధ్వర్యంలో ఇల్లందు శాఖ గ్రంథాలయానికి ప్యూరిఫైడ్ వాటర్ ఫిల్టర్, రైటింగ్ ప్యాడ్స్ ను కొల్లి ఫౌండేషన్ సహకారంతో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయాన్ని వినియోగిస్తున్న విద్యార్థినీ - విద్యార్థులు ఫౌండేషన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అవసరమని విద్యార్థులు చేసిన విజ్ఞప్తికి స్పందించిన కల్పన చౌదరి సుమారు రూ.15,000 విలువైన పోటీ పరీక్షల పుస్తకాలను సోమవారం సాయంత్రం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గ్రంథపాలకురాలు జి. మణి మృదుల అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు మణి మృదుల మాట్లాడుతూ... అన్ని దానములలో విద్యాదానం అత్యంత గొప్పది. కొల్లి ఫౌండేషన్ వారు నిరుపేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థినీ–విద్యార్థులకు విద్యా రంగంలో నిరంతరం సహాయ సహకారాలు అందిస్తూ ప్రోత్సహించడం అభినందనీయం" అని తెలిపారు. గ్రంథాలయం తరఫున ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ–విద్యార్థులు కూడా కొల్లి ఫౌండేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు డబ్ల్యూపీఎస్ అండ్ జిఏ వార్షికోత్సవ వేడుకలు

రుద్రంపూర్, జనవరి 19 ప్రభాతవార్త:




సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో ఆర్‌సిఓఏ క్లబ్ రుద్రంపూర్లో మంగళవారం సాయంత్రం 7 గంటలకు డబ్ల్యూపీఎస్ అండ్ జిఏ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం షాలేం రాజు తెలిపారు. కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో డబ్ల్యూపీఎస్ అండ్ జిఏ లో భాగంగా నిర్వహించిన డెపార్ట్మెంటల్ క్రీడలలో పాల్గొని గెలుపొందిన క్రీడాకారులకు, క్రీడామణులకు బహుమతులు బహుకరించబడునని, డిపార్ట్మెంట్ క్రీడాలలో పాల్గొని విజేతలుగా గెలుపొందిన క్రీడాకారులు డబ్ల్యూపీఎస్ అండ్ జిఏ వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్ని వారికీ కేటాయించిన బహుమతులను తీసుకోవాలని కోరారు.

## జిల్లాలో ప్రశాంత వాతావరణంలో టెట్ పరీక్షలు

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 19 ప్రభాతవార్త:** టీజీ టెట్ 2026 పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అబ్దుల్ కలాం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ పరీక్షా కేంద్రంలో ఈరోజు నిర్వహించిన పరీక్షకు మొత్తం 17 మంది అభ్యర్థులకు పరీక్ష కేటాయించగా, అందులో 12 మంది హాజరయ్యారు. 05 మంది గైర్హాజరయ్యారు. పరీక్షా ప్రక్రియ ఎలాంటి అవాంతరాలు లేకుండా స్మూత్‌గా కొనసాగుతోందని కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, భద్రతా చర్యలు పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, క్రమశిక్షణను కచ్చితంగా పాటిస్తూ అధికారులు, సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. టీజీ టెట్ –2026 పరీక్షలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

## ఉచిత సౌర విద్యుత్‌ను పరిశీలించిన ఎస్సీ శ్రీనివాస చారి, అజయ్ బాబు...

**బోనకల్, ప్రభాతవార్త :**



మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత సౌర విద్యుత్ పథకాన్ని బోనకల్ గ్రామంలోని ఇంటి మీద ఏర్పాటు చేసిన సోలార్ ప్యానల్ ను ఖమ్మం ఎస్ఈ శ్రీనివాసచారి, సోలార్ డివిజనల్ మేనేజర్ అజయ్ బాబు శుక్రవారం పరిశీలించారు. గృహ జ్యోతి లబ్ధిదారులకు సుమారు రూ.1.40 లక్షల విలువైన సోలార్ ప్యానళ్లను ఉచితంగా ఇన్స్టాల్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెలాఖరు వరకు అన్ని కనెక్షన్లు పూర్తి చేస్తామని, ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు విద్యుత్ ఆదాతో పాటు అదనపు ఆదాయం కూడా లభిస్తుందని వారు తెలిపారు.

# రాష్ట్రంలో రాబందులకు ,గద్దలకు స్థానం లేదు..

- లక్షా 98 వేల ఎకరాల ఆయకట్టుకు ప్రణాళికలు...
- వ్యవసాయ రంగానికి 74 వేల 163 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం
- మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించాం
- పేదల సంక్షేమానికి 47 వేల 710 కోట్లు ఖర్చు...
- ప్రపంచంతో పోటీపడేలా విద్యార్థులు సమీకృత గురుకులలు ఏర్పాటు
- 34 కోట్లతో కోదుమూరు వందనం ఎత్తిపోతల పథకనికి శంకుస్థాపన చేసిన వైనం....
- వందనం బహిరంగ సభలో భట్టి వెల్లడి...



**చింతకాని ప్రభాతవార్త జనవరి 19:**



రాష్ట్రంలో రాబందులకు, గద్దలకు ప్రజా ప్రభుత్వంలో స్థానం లేదని ఇచ్చిన మాటను నిలవ పెట్టుకోవటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు మండల పరిధిలోని వందనం గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్ లతో కలిసి పలు అభవృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు.... ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ జిల్లాలో లక్ష 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు .అదే విధంగా 2,500 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు 35 కోట్ల 75 లక్షలతో చేపట్టిన కొదుమూరువందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు, వందనం గ్రామంలో ఎస్సి కాలనీలో కోటి 85 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్ల పనులకు, ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి వందనం పుట్టకోట జెడ్పీ రోడ్డు వరకు 3 కోట్ల 50 లక్షలతో చేపట్టనున్న బీ.టి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసారు కొదుమూరు వందనం లిఫ్ట్ పనులు గతంలో పూర్తి చేసి 2,500 ఎకరాలకు 2013 లో ఈ ప్రాంతంలో సాగు నీరు అందించామన్నారు. చింతకాని మండలం చుట్టు నాగార్జున సాగర్ నీళ్ళు ఉన్నప్పటికి కొదుమూరు, వందనం రైతులు సాగు నీరు అందక ఇబ్బందులు పడ్డారని, ఈ గ్రామాల ప్రజలు ఆవేదన పరిశీలించి 2009 లో ఇచ్చిన మాట ప్రకారం అప్పట్లో మొదటి విడత లిఫ్ట్ పూర్తి చేశామని అన్నారు కొదుమూరు వందనం లిఫ్ట్ కారణంగా ఎండాకాలంలో కూడా నీరు అందుబాటులో ఉంటుందని అన్నారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరో 2,500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కొదుమూరు వందనం లిఫ్ట్ రెండవ ఫేజ్ కు శ్రీకారం చుట్టామని అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట గత పాలకులు పేద ప్రజలను మోసం చేశారని, ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాద యాత్రలో ప్రతి గ్రామంలో ప్రజలు ఇండ్ల కోసం తాపత్రయం పడటం గమనించి అధికారంలోకి రాగానే 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో మంజూరు చేసామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని ప్రతి వారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపులు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు జిల్లాలో 2 లక్షల 79 వేల ఎకరాల ఆయకట్టు ఉమ్మడి రాష్ట్రంలో కల్పించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం నేడు మరో లక్షా 98 వేల ఎకరాల అదనపు ఆయకట్టు సాధించేందుకు ప్రణాళికలు తయారు చేశామని అన్నారు. మున్నేరు పాలేరు లింకు కెనాల్ ద్వారా లక్షా 38 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, జవహర్ లిఫ్ట్ క్రింద 33 వేల 25 ఎకరాలు, రాజీవ్ ఫీడర్ కెనాల్ ద్వారా 23 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, కొదుమూరు వందనం లిఫ్ట్ ద్వారా 2,500 ఎకరాలు, మంచుకొండ లిఫ్ట్ ద్వారా 2,412 ఎకరాల ఆయకట్టుకు నీళ్ళు అందించే పనులు చేపట్టామని అన్నారు. నేడు రైతులకు మేలు చేసేందుకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్, సన్న వడ్లకు క్వింటా కు 500 రూపాయల బోనస్, రైతు భరోసా, రైతు బీమా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగంపై గత 2 సంవత్సరాల కాలంలో ప్రజా ప్రభుత్వం 74 వేల 163 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, చేయూత ఫించన్, వడ్డీ లేని రుణాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి, సన్న బియ్యం వంటి వివిధ సంక్షేమ పథకాలకు 47 వేల 710 కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు ప్రపంచంతో పోటీ పడేలా మన విద్యార్థులు చదువుకోవాలని యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, మధిర లో 25 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకుల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, రాబోయే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు మధిర అసెంబ్లీ ఐదు మండలాల పరిధిలో కట్టలేరు, మున్నేరు, వైరా నది జలాలు వృథాగా పోకుండా ఆనకట్టలు కట్టిస్తున్నామని అన్నారు గ్రామీణ ప్రజల స్థితిగతులు మెరుగవ్వాలని అన్నారు రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 5 వేల కోట్ల రూపాయలు వడ్డి లేని రుణాలు ప్రభుత్వం అందజేస్తున్నదన్నారు మహిళలు ఆత్మగౌరవంతో ఉండే విధంగా ఇందిరమ్మ చీరలను ప్రత్యేకంగా డిజైన్ చేయించి ఇంటింటికీ పంపిణీ చేశామని అన్నారు 96 లక్షల కుటుంబాలకు రేషన్ షాపుల ద్వారా ప్రతి సభ్యుడికి ఉచితంగా నెలకు 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత వరకు ఎటువంటి రాబందులు, గద్దలు ప్రజా సొమ్ము కాజేయకుండా పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 35 కోట్ల వ్యయంతో కొదుమూరువందనం ఎత్తిపోతల రెండవ విడత పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని, ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల 2,500 ఎకరాల ఆయకట్టుకు అదనంగా సాగునీరు అందుతుందని అన్నారు. ఈ ప్రాజెక్టును అతి తక్కువ కరెంటు ఖర్చుతో గ్రావిటీ ద్వారా అధికంగా పొలాలకు సాగునీరు అందేలా డిజైన్ చేశామని, ఈ ప్రాజెక్టు కొదుమూరు గ్రామ రైతులకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు.కొదుమూరు వందనం ఎత్తిపోతల పథకం రెండవ విడత పనులు త్వరగా పూర్తయ్యే విధంగా ఇరిగేషన్ అధికారులు మానిటరింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు సంక్షేమంలో భాగంగా పెద్ద ఎత్తున ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేస్తున్నామని అన్నారు అనంతరం ఆ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ పాషా ఆధ్వర్యంలో పూల గజమాలతో భట్టి విక్రమార్కుని ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్త కళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఎఫ్ఓ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఇరిగేషన్ ఈఎన్సి రమేష్, ఇరిగేషన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, మత్కేపల్లి ఏఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు,సిపిఓ ఏ శ్రీనివాస్, పిఆర్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి నవీన్ బాబు, జిల్లా మైనారిటీ అధికారి ముజాహిద్, ఖమ్మం ఏఎంసీ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్ గౌడ్ , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, నాయకులు కొప్పుల గోవిందరావు కూరపాటి కిషోర్ వందనం సర్పంచ్ ఆవుల నాగేశ్వర రావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## రేపు మధిరలో షుగర్ వ్యాధిపై ఉచిత వైద్య శిబిరం

- ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని

**మధిర జనవరి 19 ప్రభాతవార్త :**



యూకే ఇండియా డయాబెటిక్ ఫుట్ పౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో షుగర్ వ్యాధిగ్రస్తులకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, నిర్వాహకులు సినీ నటుడు కృష్ణంరాజు కుమార్తె ప్రసీద తెలిపారు. ఈమేరకు సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ యువనేత మల్లు సూర్య విక్రమాదిత్య తో కలిపి వారు విలేకరులతో మాట్లాడారు. ప్రపంచంలోనే ప్రముఖ షుగర్ సర్జన్ గా ఖ్యాతిగాంచిన డాక్టర్ వేణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి అపోలో ఆస్పత్రికి చెందిన 10 మంది డాక్టర్లు, ఖమ్మం నుండి మరో 20 మంది డాక్టర్లు హాజరు కానున్నారని వారు తెలిపారు. షుగర్ వ్యాధి నిర్ధారణ అనంతరం అవసరమైన ఉచితంగా ఆపరేషన్ చేయటం జరుగుతుందని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని మధిర నియోజకవర్గ పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఇల్లెందులో జరిగే ప్రదర్శనను సభను జయప్రదం చేయండి

- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

**టేకులపల్లి జనవరి 19 ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాల ఆవిర్భావం సందర్భంగా ఇల్లెందులో జరిగే ప్రదర్శన ఐతా ఫంక్షన్ హాల్ లో సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసీ డివిజన్ నాయకులు నోముల భానుచందర్ పిలుపునిచ్చారు వందేళ్ళ కమ్యూనిస్టు ఉద్యమంలో ఎంతోమంది తన అమూల్యమైన ప్రాణాలను అర్పించారని ఎన్నో ఉద్యమాలను నిర్మించిందని కూడు గూడు నీడ కోసం ఎన్నో ఉద్యమాలు చేసి ఎన్నో సాధించారని కావున ఇప్పటివరకు పేద ప్రజల పక్షాన నిలబడిన పోరాడి సాధిస్తూనే ఉందని అలాంటి ఉద్యమాలను నెమరు వేసుకుంటూ భవిష్యత్ కార్యాచరణ నిర్మించుకోవడం కోసం ప్రజా ఉద్యమాలను ఎలా నిర్మించాలో అంచనా వేసుకోవడం కోసం జనవరి 20న ఇల్లందులో జరిగే సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో న్యూ డెమొక్రసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## టేకులపల్లి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో 22న పుస్తక ప్రదర్శన

**టేకులపల్లి జనవరి 19 ప్రభాతవార్త :** నెల 22న స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో గ్రంథాలయం శాఖ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు ఈ కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొంటారని నాగన్న తెలిపారు పుస్తక ప్రదర్శన ముఖ్య ఉద్దేశ్యము.. గతంలో సంచార గ్రంథాలయాలు మొబైల్ రిక్షాలు ఉండేవి.. ఎక్కడ ప్రజలు 50 మంది వందమంది ఉంటారు అక్కడ ప్రజల దగ్గరకు వెళ్లి గ్రంథాలయాల పుస్తకాలు దినపత్రికలు అందించేవారు ఈ పుస్తక ప్రదర్శనలో కాంపిటీటివ్ పుస్తకాలు.. చిన్నపిల్లల కథల పుస్తకాలు నవలలు.. పర్సనల్ డెవలప్మెంట్ పుస్తకాలు అందుబాటులో ఉంచబోతున్నాము.. కావున టేకులపల్లి మండలం లో ఉన్న పుస్తక ప్రియులు ఉపాధ్యాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచులే కీలకం...

**- పల్లెల్లో పర్యాటక అభివృద్ధితో ఆర్థిక ప్రగతి సాధ్యం**

**- నూతన సర్పంచులకు తొలి విడత శిక్షణ తరగతులు ప్రారంభం**

**- ప్రారంభించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

కొత్తగూడెం, జనవరి 19 ప్రభాతవార్త:





గ్రామాల సమగ్ర అభివృద్ధిలో గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వం అందిస్తున్న నిధులను నియమ నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సర్పంచులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచుల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (కెఎస్ఎం ఓల్డ్ క్యాంపస్)లో ఏర్పాటు చేయగా, జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మొత్తం 471 మంది గ్రామపంచాయతీ సర్పంచులకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని విడతల వారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు19 నుండి 23 వ తేదీ వరకు,వచ్చే నెల 3 నుండి 7 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. సోమవారం ప్రారంభమైన తొలి విడతలో భాగంగా జిల్లాలోని 14 మండలాలకు చెందిన 237 మంది నూతన గ్రామపంచాయతీ సర్పంచులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైందని అధికారులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పాలన, పరిపాలన విధానాలపై సమగ్ర అవగాహన కల్పించడమే ఈ శిక్షణ కార్యక్రమాల లక్ష ్యమని అన్నారు. శిక్షణలో భాగంగా పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ పాలనలో పాటించవలసిన విధులు, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, సర్పంచుల బాధ్యతలు, కర్తవ్యాలపై సవివరంగా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

**- నిధులను సక్రమంగా వినియోగించుకోవాలి...**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామపంచాయతీలకు అందే వివిధ అభివృద్ధి పథకాల నిధులను సక్రమంగా వినియోగించుకుని, ప్రజల మౌలిక అవసరాలైన తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్, ఆరోగ్యం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సర్పంచులకు సూచించారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అలాగే రోడ్లు, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, పబ్లిక్ టాయిలెట్లు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు సక్రమంగా ఉన్నాయా లేదా సర్పంచులు నిరంతరం పర్యవేక్షి ంచాలని, చిన్నారులు, బాలింతలకు పోషకాహారం సముచితంగా అందుతున్నదీ లేనిదీ పరిశీలించాలని సూచించారు. అలాగే అక్షరాస్యత పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పోస్ట్ ఆఫీస్‌లో ఖాతా తెరిచి సంవత్సరానికి రూ.500 చెల్లిస్తే ఇన్సూరెన్స్ లభించే ఎన్ఎస్పీఎస్ పథకంలో గ్రామస్తులు చేరేలా సర్పంచులు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పథకం ద్వారా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో అంత్యక్రియల నిమిత్తం రూ.20,000 ఆర్థిక సహాయం లభిస్తుందని వివరించారు. జిల్లాలో అనేక అందమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ సరైన ప్రచారం లేక అభివృద్ధికి దూరంగా ఉన్నాయని అన్నారు. ప్రతి సర్పంచ్ తమ గ్రామాల్లోని పర్యాటక ప్రదేశాలు, సహజ వనరులు, విశిష్టతలను విస్తృతంగా ప్రచారం చేస్తే అవి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చెంది గ్రామాల ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలిపారు. సర్పంచులు కేవలం పంచాయతీ శాఖకే పరిమితం కాకుండా, గ్రామ పంచాయతీలో జరిగే ప్రతి పనిలో అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని చొరవ తీసుకొని గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిదంగా ప్రతి గ్రామంలో ఇప్ప, ఇప్పపువ్వు చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించాలని, దీని ద్వారా లక్షల రూపాయల ఆదాయం వచ్చే అవకాశముందని తెలిపారు. పశుసంపద పెంపుదలతో పాటు మేత సంపద సృష్టి జరిగి ప్రభుత్వ సబ్సిడీలు కూడా లభిస్తాయని వివరించారు. గ్రామాల్లోని 18 నుంచి 20 సంవత్సరాల లోపు నిరుద్యోగ యువతపై ప్రత్యేక దృష్టి సారించి, జిల్లా యంత్రాంగం నిర్వహించే ఇంటర్వ్యూలు, ఉపాధి అవకాశాలకు వారిని ప్రోత్సహించాలని, యువతను ప్రయోజకులుగా మార్చే దిశగా సర్పంచులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్షి ్మ, డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష, డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్, ట్రైనర్లు బస్సింగ్, రవీందర్ రెడ్డి, సునీల్ కుమార్, ముత్యాలరావు, హజ్రత్ వలి, ఏపీవో రంగ, ఎస్బీఎం రేవతి, డిటిఎం సందీప్, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి...

**- 44వ డివిజన్ ప్రచారంలో దూసుకుపోతున్న బీజేపీ**

పాల్వంచ టౌన్, జనవరి 19 ప్రభాతవార్త:





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్‌లో బీజేపీ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. 44వ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేయబోతున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు సోమవారం శ్రీనగర్ కాలనీలోని తన స్వగృహం నుండి గాంధీనగర్ వరకు బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... 44వ డివిజన్‌లో ప్రజల నుండి బీజేపీకి అనూహ్యమైన స్పందన లభిస్తోందని, ప్రజలు స్వచ్ఛందంగా ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వాన్ని ఆదరిస్తున్నారని తెలిపారు. అభివృద్ధి అంటేనే బీజేపీ - బీజేపీ అంటేనే అభివృద్ధి అని ప్రజలు విశ్వసిస్తున్నారని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో"సబ్‌కా సాథ్ - సబ్‌కా విశ్వాస్ - సబ్‌కా వికాస్" నినాదంతో దేశ ప్రజలందరినీ సమాన దృష్టితో చూస్తూ, భారత్‌ను ప్రపంచంలోనే అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చేస్తున్న పార్టీ బీజేపీ అని పేర్కొన్నారు. పాల్వంచ పట్టణంలో గత సుమారు 27 సంవత్సరాలుగా మున్సిపల్ ఎన్నికలు లేకపోయినా, ఎన్నికలు ఉన్నా లేకున్నా మున్సిపల్ పరిధిలోని అనేక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన చరిత్ర తమదని తెలిపారు. అందుకే ఈరోజు ప్రచారంలో ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేస్తూ, ఆశీర్వదిస్తున్నారని అన్నారు. పాల్వంచ మున్సిపల్ పరిధిలోని అనేక ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు లేని ప్రాంతాలు, పారిశుధ్య లోపం ఉన్న ప్రాంతాల్లో గత పది సంవత్సరాలుగా మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి రోడ్లు, కాలువలు, వీధి దీపాలు మరియు పారిశుధ్య పనులు చేయించినందుకు ప్రజలు తమపై నమ్మకం ఉంచి ఆశీర్వదిస్తున్నారని చెప్పారు. 44వ డివిజన్‌లో బీజేపీ జెండా ఎగరటం ఖాయం అని పొనిశెట్టి వెంకటేశ్వర్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు బుడగం రవి కుమార్,గార్లపాటి కిరణ్, ఆగారెడ్డి రాంరెడ్డి, డి కిన్నెర శ్రీను, కొత్తపల్లి విజయ్, బొల్లెపోగు నాగేశ్వరావు, బాబు, అశోక్, ప్రశాంత్, లక్ష ్మణ్, సంతపల్లి శేఖర్, బాలాజీ నాయక్, వరలక్షి ్మ, సునీత, రమణ, లక్షి ్మ, మంగ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# పులుల సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణకు చర్యలు..

**- ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ - 2026 కార్యక్రమం ప్రారంభం...**

**- జిల్లా అటవీ అధికారి కిష్ట గౌడ్**

లక్ష్మీదేవిపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:



తెలంగాణ వాప్తంగా నిర్వహించబడుతున్న ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేట్ - 2026 కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పులుల గణన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం జిల్లా అటవీ అధికారి జి. కిష్ట గౌడ్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి మాట్లాడుతూ... పులుల సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణలో ఈ గణన కార్యక్రమం అత్యంత కీలకమైనదని తెలిపారు. శాస్త్రీయ పద్ధతుల్లో, సమన్వయంతో ఈ సర్వే నిర్వహించడం ద్వారా పులుల సంఖ్య, నివాస ప్రాంతాలు, కదలికలపై ఖచ్చితమైన సమాచారం లభిస్తుందని అన్నారు. పులుల గణన సర్వేలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన టైగర్ సెన్సస్ సర్వే కిట్లు అందజేయబడినట్లు జిల్లా అటవీ అధికారి తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం, సేకరించిన డేటాను నిర్దేశిత ఫార్మాట్‌లో నమోదు చేసి, ఆధునిక సాంకేతికత ఆధారంగా రూపొందించిన"ఎం స్ట్రైప్స్ యాప్" ద్వారా అప్‌లోడ్ చేసి విశ్లేషణకు వినియోగించనున్నారు. పులుల సంరక్షణ, వన్యప్రాణుల పరిరక్షణ, అటవీ వ్యవస్థ బలోపేతం దిశగా ఈ పులుల గణన సర్వే అత్యంత కీలకమని జిల్లా అటవీ అధికారి జి. కిష్ట గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల అటవీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ పులుల గణనకు సంబంధించిన శిక్షణ కార్యక్రమం సోమవారం జరిగింది. అనంతరం ఫీల్డ్ సర్వే, 20 నుండి 25 వ తేదీవరకు వరకు జిల్లావ్యాప్తంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతోందన్నారు. ఈ సందర్భంగా పులుల గణనకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం 20 నుండి 25 వ తేదీ వరకు క్షేత్రస్థాయి సర్వేలు చేపట్టనున్నట్లు తెలిపారు. సర్వే ప్రారంభంలో మొదటి మూడు రోజులు (20 నుండి 22 వరకు) ట్రయిల్ పాథ్స్ ద్వారా శాకాహారులు (హెర్బివోర్స్), మాంసాహారులు (కార్నివోర్స్ పై సర్వేలు నిర్వహించనున్నారు. చివరి మూడు రోజులు (23 నుండి 25 వరకు) వృక్ష సంపద (వెజిటేషన్ ఎనాలిసిస్) పై సమగ్ర అధ్యయనం చేపట్టనున్నారు. ఈ పులుల గణన సర్వేలో ప్రతి బీట్‌కు ఇద్దరు సిబ్బంది తప్పనిసరిగా పాల్గొని సర్వే నిర్వహించనున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని అటవీ విభాగాల అటవీ డివిజనల్ అధికారులు, అటవీ రేంజ్ అధికారులు, డిప్యూటీ రేంజ్ అధికారులు, అటవీ సెక్షన్ అధికారులు ఈ సర్వేలను నిరంతరం పర్యవేక్షి ంచనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని మొత్తం 490 అటవీ బీట్స్ ఉండగా, అందులో 377 ఫీజిబుల్ బీట్స్లో గణన చేపట్టబడుతోంది. ఈ సర్వేలో 754 మంది ఫారెస్ట్ బీట్ అధికారులు, బేస్ క్యాంప్ వాచర్లు, ప్లాంటేషన్ వాచర్లు చురుకుగా పాల్గొంటున్నారు. అదనంగా 65 మంది వాలంటీర్లు కూడా ఈ పులుల గణన కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు.




# గ్రామపాలనలో సర్పంచ్‌లు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రభుత్వ పథకాలు ప్రజల గడప గడపకు చేరే విధంగా కృషి చేయాలి**

**- సర్పంచ్‌లు బాధ్యతతో పనిచేస్తే గ్రామాలు అభివృద్ధి బాటలో నిలుస్తాయి**

**- కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌ల శిక్షణ తరగతులలో జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జనవరి 19, ప్రభాతవార్త :**



గ్రామాభివృద్ధిలో సర్పంచ్ పదవిని ఒక హోదాగా కాకుండా బాధ్యతగా తీసుకుని, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టు కోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఖమ్మం నగరంలోని టిటిడిసీ సమావేశ మందిరం నందు జిల్లాలో నూతనంగా గెలుపొందిన గ్రామ పంచాయతీ సర్పంచులకు సోమవారం నుండి ఐదురోజుల పాటు నిర్వహించే శిక్షణ తరగతులలో అదనపు కలెక్టర్ పి. శ్రీజతో కలిసి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని గ్రామ పాలనలో సర్పంచ్ ల పాత్ర, బాధ్యతలు, ప్రజలకు అందించవలసిన సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో ప్రజల మన్ననలు పొంది సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు అత్యంత పోటాపోటీగా జరిగేవని, అలాంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొని గెలవడం గొప్ప బాధ్యతను తెచ్చిపెడుతుందని గుర్తుచేశారు. గ్రామ పాలనలో పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకుంటూ సమర్థవంతమైన పరిపాలన అందించాలని సూచించారు. గ్రామాలలో పారిశుధ్యంపై దృష్టి సారించాలని, ప్రతి రోజు ఉదయం ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరణ జరగాలని, గ్రామ ప్రజలు బయటకు వచ్చే సమయానికి ఊరంతా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వీధి దీపాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ప్రతి కాలనీతో పాటు ప్రధాన కేంద్రాల్లో సరిపడా వీధి లైట్లు ఏర్పాటు చేసి నిర్వహణ చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేందుకు నర్సరీలు అభివృద్ధి చేయాలని, ఉన్న చెట్లకు నీరు పోయడం, కొత్త మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీకి మరింత ఆదాయం పెరిగేలా సరైన సమయంలో పన్నుల వసూలు చేపట్టాలని, తద్వారా పంచాయతీ నిధులు సమకూర్చుకోవాలని సూచించారు. గ్రామాలలో ఉన్న మిషన్ భగీరథ ట్యాంకులను కాలానుగుణంగా శుభ్రపరిచి స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందించాలని, పంచాయతీ సిబ్బందికి ప్రతి నెలా వేతనాలు సమయానికి చెల్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించే విషయంలో ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సర్పంచులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులుగా కాక ప్రజల సేవకులుగా పనిచేస్తే గ్రామాల్లో సుస్థిర అభివృద్ధి సాధ్యం అవుతుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు తక్షణ స్పందన, గ్రామాలలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గ్రామ పంచాయతీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సర్పంచులకు సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో దీక్షా రైనా, శిక్షణా తరగతుల పర్యవేక్షకురాలు విద్యాలత, సంబంధిత శాఖల అధికారులు, ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం రేంజ్ ఏసీబీ డీఎస్పీకు ఏసీబీ డీజీ అభినందన

**- నగదు పురస్కారం అందజేత**

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) డైరెక్టర్ జనరల్ చారు సిన్హా ఐపీఎస్ 2025-2026 సంవత్సరానికి గాను రాష్ట్రంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఖమ్మం రేంజ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా ఖమ్మం రేంజ్‌కు చెందిన డీఎస్పీ వై. రమేష్‌కు నగదు బహుమతి అందజేశారు. వై.రమేష్ డీఎస్పీ సమర్థ నాయకత్వం, అవినీతి నిర్మూలనకు చేసిన కృషి, సమన్వయంతో కూడిన దర్యాప్తు విధానాలు మరియు ప్రజల్లో అవగాహన కల్పించిన విధానం వల్ల ఖమ్మం రేంజ్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనబర్చిందని డీజీ ప్రశంసించారు. ఈ విజయానికి ఖమ్మం రేంజ్‌లోని ఏసీబీ అధికారులు, సిబ్బంది అందరి అంకితభావం, కష్టపడి పనిచేసిన తీరే కారణమని తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ వై. రమేష్, ఖమ్మం రేంజ్ సిబ్బందిని డైరెక్టర్ జనరల్ ప్రత్యేకంగా అభినందించారు.

## మానవత్వం చాటుకున్న బాలు చారిటబుల్ ట్రస్ట్

**ఖమ్మం జనవరి 18, ప్రభాతవార్త:**



అనారోగ్య సమస్యతో బాధపడుతున్న ఖమ్మంకు చెందిన ఒవృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం అకాల మరణం చెందారు. వృద్ధురాలి భర్తకు అంత్యక్రియలు చేసే ఆర్థిక స్థోమత లేక పోవడంతో, స్థానికుల సమాచారం మేరకు ఫోన్ ద్వారా బాలు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలును సంప్రదించారు. తమ దంపతులకు కుటుంబ సభ్యులు ఎవ్వరు లేరని చెప్పడంతో, బాలు చలించిపోయారు. దింతో ఏమాత్రం ఆలోచించకుండా బాలు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరణించిన వృద్ధురాలి పార్థివదేహాన్ని వాహనంలో ఖమ్మం మున్నేరు కాల్వ ఒడ్డు హిందూ స్మశాన వాటికకు తీసుకొచ్చారు. అక్కడ మున్సిపల్ కార్పొరేషన్ స్మశాన వాటిక ఇంచార్జ్ జవాన్ గా వ్యవహరించే పల్లె పుల్లయ్య సహకారంతో వృద్ధురాలి అంత్యక్రియలను ట్రస్ట్ సొంత ఖర్చులతో నిర్వహించారు. బాలు చారిటబుల్ ట్రస్ట్ ను ఈసందర్భంగా పలువురు అభినందించారు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యురాలు సిహెచ్. ప్రవళిక, పి. వేణు, కె. సైదులు, సీతారాములు, గట్టికొండ చుక్కయ్య, కాశయ్య పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, జనవరి 19, ప్రభాతవార్త :**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. జనవరి 26 నాడు కలెక్టర్ సందేశం తయారి నిమిత్తం ప్రతి శాఖ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి వివరాలు క్లుప్తంగా అందించాలని అన్నారు. ఏన్కూరు మండలానికి చెందిన మంగిలాల్ ఓం ఆదిత్య గాయత్రి స్కూల్ నియమాలకు వ్యతిరేకంగా నడుస్తుందని దానిపై చర్యలు తీసుకోవాలని దరఖాస్తు సమర్పించగా జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



## కూనంనేని వ్యాఖ్యలకు బిజెపి ఖండన

**ఖమ్మం జనవరి 19, ప్రభాతవార్త:**



ఖమ్మంలో జరిగిన సిపిఐ సభలో కూనంనేని సాంబశివ రావు చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారాహిత్యమైనవని, అనుచితమైనవి, రాజకీయ నిరాశను స్పష్టంగా ప్రతిబింబించేవిగా ఉన్నాయని ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేసిన నాయకుడిగా, అలాగే ఆయన ప్రాతినిధ్యం వహించే అసెంబ్లీ నియోజకవర్గం ఈ పార్లమెంటు పరిధిలోనే ఉన్న నేపథ్యంలో, ఈ విధమైన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలకు, రాజకీయ సంస్కృతికి పూర్తిగా విరుద్ధమని బిజెపి రాష్ట్ర నేత తాండ్ర వినోద్ రావు సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. గత పదేళ్లుగా దేశాన్ని అభివృద్ధి, స్థిరత్వం, భద్రత వైపు నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజల విశ్వాసం మరింత బలపడుతున్న నేపథ్యంలో, కొన్ని రాజకీయ శక్తులు తమ అసహనాన్ని వ్యక్తం చేయటం విచారకరం అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దేశ భద్రతకు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం తీసుకుంటున్న కఠినమైన, విజయవంతమైన చర్యలు ముఖ్యంగా ఇటీవల జరిగిన కీలక భద్రతా ఆపరేషన్లు దేశ శత్రువులకు గట్టి హెచ్చరికగా నిలిచాయి. ఈ విజయాలు కొంతమందిలో తీవ్ర అసహనాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. ఖమ్మం జిల్లా ప్రజలు ఎంతో చైతన్యవంతులు. అభివృద్ధి కోసం పనిచేసే పాలన ఏదో, నిరాశతో నెగెటివిటీని వ్యాప్తి చేసే రాజకీయాలు ఏవో ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని, కూనంనేని సాంబశివ రావు తమ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకావాలని డిమాండ్ చేశారు.

## మూగజీవానికి ప్రాణం పోసిన సత్తుపల్లి సంచార పశు సంరక్షణ శాఖ



**కల్లూరు, జనవరి 19, ప్రభాతవార్త:** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని పడమర లోకారంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న గొర్రెకు సత్తుపల్లి నియోజకవర్గ 1962 (సంచార పశు వైద్యశాల వాహనం వైద్యం అందించారు. పడమటి లోకారం గ్రామం లో పర్వత వీరభద్రరావు రైతుకి ఉన్న గొర్రెకు డిస్టోషియా (శిశువు కడుపులోనే చనిపోయి ఉబ్బిపోవడం) సమస్య వచ్చి బాధపడుతూ నడవలేని స్థితిలో ఉంది. రెండు రోజుల కిందట గొర్రె బురదలో కూరుకుపోయి కడుపులో శిశువు చనిపోయింది. సమాచారం అందుకున్న సత్తుపల్లి పశుసంచార వాహన సిబ్బంది పేరా విట్ మల్లెల జగదీష్, కెప్టెన్( డ్రైవర్) మహకవి, వైద్య సహాయకుడు షేక్. సుభాని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆపదలో ఉన్న మూగజీవానికి ( గొర్రెకు ) అక్కడికక్కడే వైద్యం అందించారు. అప్పటికే కడుపులో చనిపోయిన శిశువును సురక్షితంగా బయటికి తీసి గొర్రె ప్రాణం కాపాడారు. సకాలంలో గొర్రె ప్రాణం కాపాడిన సత్తుపల్లి పశు సంచార సిబ్బందిని పడమట లోకారం గ్రామస్తులు, రైతు పర్వత వీరభద్రరావు, ఖమ్మం జిల్లా పశుసంచార వాహనాల మేనేజర్ అవులూరి. దుర్గాప్రసాద్, మూడు జిల్లాల పశు సంచార (1962) వాహనాల ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ నజీరుద్దీన్ అభినందించారు.

# ఒకటో తేదీ నుండి ఓపెన్ ఆక్షన్ క్రికెట్ టోర్నీ

**- టోర్నీ బ్రోచర్, ట్రోఫీని ఆవిష్కరించిన డిఎస్పీ వి.రవీంద్రారెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :





లక్ష్మీ ౘ్ర మెమోరియల్ సీజన్ 2 ఓపెన్ ఆక్షన్ క్రికెట్ టోర్నీ వచ్చే నెల ఒకటో తేదీ నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో టోర్నీ బ్రోచర్,ట్రోఫీ ని సోమవారం మణుగూరు డిఎస్పీ వంగా రవీంద్రా రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని తద్వారా చెడు వ్యసనాలకు దూరంగా ఉండొచ్చన్నారు.ఎటువంటి వివాదాలకు తావు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో టోర్నీలు నిర్వహించుకోవాలని కోరారు. మణుగూరు నేతాజీ క్రీడా మైదానంలో రెండోసారి వరుసగా జరిగే లక్ష్మీ ౘ్ర ప్రీమియర్ లీగ్ టోర్నీ క్రీడా కారుల ఆక్షన్లు ఈ నెల 26 న ఉంటాయని టోర్నీలో ఆడే క్రీడాకారులు రూ,150 లు చెల్లించిన వారు వేలంలో పాల్గొంటారని ఈ క్రికెట్ టోర్నీ నిర్వాహకులు ఉమా మహేశ్వరరావు,శశి కిరణ్, నాగరాజులు తెలిపారు. పన్నెండు నుండి పదహారు మాత్రమే ఫ్రాంచేసీలు ఉంటాయన్నారు. విన్నర్స్ కి ట్రోఫీతో పాటు, రూ 30 వేలు, రన్నర్స్ కి ట్రోఫీతో పాటు రూ 20 వేల నగదు అందించనున్నామన్నారు.

## ఆరోగ్యంపై గర్భిణీలు శ్రద్ధ అవసరం

**- వైద్యులు ప్రతాప్**

పినపాక, ప్రభాతవార్త, జనవరి 19:



గర్భంలో ఉన్న శిశువు ఆరోగ్యంగా ఎదగాలంటే తల్లి తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు ప్రతాప్ సూచించారు.మండల కేంద్రం పినపాక వైద్యాశాలలో సోమవారం గర్భిణీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి అవసరమైన వైద్య పరీక్షలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భధారణ కాలంలో సమతుల్య ఆహారం తీసుకోవడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో కీలకమన్నారు. తగినంత విశ్రాంతి, ఐరన్–ఫోలిక్ యాసిడ్ మాత్రల తీసుకుంటా తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. తల్లి ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే శిశువు శారీరక, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 19 :



మహిళా శక్తే కుటుంబానికి బలం అని,సమాజానికి శక్తి అని, మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అయన మణుగూరు పట్టణంలోని వేణు ఫంక్షన్ హాల్ నందు ఇందిరా మహిళా శక్తి సంబరాలు కార్యక్రమంలో పాల్గొని పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో 225 స్వయం సహాయక సంఘాలకు మొత్తం రూ.72,78,405 వడ్డీ లేని రుణాలను పంపిణీ చేసి మాట్లాడారు. మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు స్వావలంబన సాధించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు చిన్న పరిశ్రమలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆదాయం పెంచుకోవాలని అన్నారు. మహిళల సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మృణాళ్ అక్షర్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, తహసీల్దార్ అద్దంకి నరేష్, గాండ్ల సురేష్, శివ సైదులు,కూచిపూడి బాబు, పోలమూరు రాజు,ఈశ్వర్ రెడ్డి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 19:

అశ్వాపురం మండల కేంద్రంలో రైతు వేదిక నందు తహశీల్దార్ మణిధర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యల కోసం సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల పరిధిలో గల ప్రజలు పలు సమస్యలపై సంబంధిత శాఖ అధికారులకి వారి సమస్యలపై దరఖాస్తులు అందచేశారు.ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను తీసుకున్న అధికారులు స్థానికంగా పరిష్కారం అయ్యే సమస్యలను వేగవంతంగా పరిష్కరిస్తామని, ప్రభుత్వానికి చేరవేసే వాటిని ప్రభుత్వానికి అందజేసి ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషిచేస్తామని తెలిపారు.




## నవోదయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 19:

అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామ పంచాయతీ లోని బి జీ కొత్తూరు గ్రామంలో జవహర్ నవోదయ విద్యాలయం నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సోమవారం భద్రాద్రి సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల తహశీల్దార్ మణిధర్, గిర్ధావర్ లీలావతి తదితరులు పాల్గొన్నారు.






## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహనా కార్యక్రమం

**- యూనియన్ బ్యాంకు సేవలను వినియోగించుకోండి**

**- బ్యాంకు మేనేజర్ ప్రవీణ్**

అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 19:



వెంకటాపురం గ్రామ పంచాయతీ ఆవరణలో సోమవారం ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.సర్పంచ్ మడకం మూలమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మొండికుంట యూనియన్ బ్యాంక్ మేనేజర్ బండారు ప్రవీణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యూనియన్ బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని, ప్రజలకు అవసరపడే సేవలను ఎన్నింటినో అందిస్తున్నామని,వీటిలో భాగంగా ముఖ్యంగా ప్రజలు ప్రతి ఒక్కరు బ్యాంకు ఖాతాను ఏర్పాటు చేసుకోవాలని భీమా చేపించుకోవాలని, ప్రజలందరికీ అందుబాటులో బీమా సౌకర్యం ఉంటుందని, వయసు నిబంధనను బట్టి 20 రూపాయలు చెల్లించినట్లయితే యాక్సిడెంట్ గా వ్యక్తి మరణించినట్లయితే రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా ఉందని,436 రూపాయలు చెల్లించినట్లయితే సాధారణ భీమా 2 లక్షల రూపాయలు వర్తిస్తుందని ఇంత చక్కటి అవకాశం ఎక్కడా లేదని, అలాగే అటల్ పెన్షన్ యోజన పథకాన్ని,సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని వినియోగించుకోవాలని,ఖాతా దారుల భావితరాలకు కుటుంబ సభ్యులకు అండగా బ్యాంకు సేవలు ఉంటాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సభ్యులు సురేష్,సుశీల గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ రసూల్ భీ, కార్యదర్శి కోడి నరేందర్,గ్రామ ప్రజలు,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చింతల మల్లయ్య మృతి బాధాకరం

**- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు**

**వేల్పుల మల్లికార్జున్**

**అశ్వాపురం, ప్రభాతవార్త జనవరి 19;** అశ్వాపురం గ్రామం కాల్వబజార్ కి చెందిన సీనియర్ తాపీ మేస్త్రి మండలంలో ఉన్న కార్మికులకు ఉపాధి కల్పించి ఎంతోమందిని తాపీ మేస్త్రి తీర్చిదిద్దిన చింతల మల్లయ్య అనారోగ్య కారణంగా మృతి చెందడం కార్మిక లోకానికి బాధాకరమైన విషయం అని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు వేల్పుల మల్లికార్జున్ అన్నారు.సోమవారం ఉదయం వారి నివాసానికి వెళ్లి చింతల మల్లయ్య మృతదేహాన్ని సందర్శించి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలోసిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు,మొలకాల వెంకన్న,మల్లెం మోహన్, రాయపూడి రాజేష్,ఈనపల్లి పవన్ సాయి,ముద్దుశెట్టి నరసింహారావు, మల్లెబోయిన లింగయ్య,తోట వెంకట నరసయ్య,రెడ్డిబోయిన వెంకటేశ్వర్లు, మాదాల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి మనుగడకు రాజీలేని పోరాటాలకు సిద్ధం

## - ఏఐటీయుసీ యూనియన్ హెచ్చరిక

**ఇల్లందుఅర్బన్, జనవరి 19 ప్రభాతవార్త:**



సింగరేణి కంపెనీ భవిష్యత్తు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేకుండా పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఏఐటీయుసీ అనుబంధ సింగరేణి వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ కొరిమి రాజకుమార్ స్పష్టం చేశారు.సోమవారం స్థానిక ఏఐటీయుసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రభుత్వ రంగ సంస్థలు నిర్వీర్యమవుతున్నాయని, దీన్ని అడ్డుకోవడానికి దశలవారీ ఆందోళన కార్యక్రమాలకుసిద్ధమవుతామని తెలిపారు.తెలంగాణకు తలమానికంగా నిలిచిన సింగరేణి సంస్థను పాలక ప్రభుత్వాలుపట్టించుకోకపోవడంతో సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకుల నిరక్ష్యం,అధికారుల అజాగ్రత్త వల్ల నూతన భూగర్భ గనుల ఏర్పాటు, ఓసీలకుఅనుమతులుఆలస్యమవుతున్నాయని ఆయన ఆరోపించారు. డిమాండ్‌కు తగిన నాణ్యత, ధరల్లో బొగ్గు సరఫరా చేయలేకపోవడంతో ఇతర ప్రాంతాల నుండి వినియోగదారులు బొగ్గు కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, ధరలను నిర్ణయించి సంస్థ మనుగడకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. సంస్థకు పూర్తి స్థాయి సీఎండీ లేకపోవడం వల్ల నిర్ణయాలుఆలస్యమవుతున్నాయని, తక్కువ కాల పరిమితులతో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్లు పనిచేయడం వల్ల సమస్యల అవగాహన సాధ్యం కావడం లేదని ఆయన అన్నారు.ప్రభుత్వం శాశ్వత అధికారులను నియమించి సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. బొగ్గు గనులకు పుట్టినిల్లైన ఇల్లందునుకాపాడుకోవడానికి ఆందోళనలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.కోయగూడెం, పూసపల్లి ఓసీలను త్వరగా ఏర్పాటు చేసి, యువతకు ఉపాధి కల్పించేందుకు మినీ థర్మల్ పవర్ స్టేషన్ స్థాపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సింగరేణి సంస్థను కాపాడుకోవడం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాలక ప్రభుత్వంపై రాజీలేని పోరాటానికి సిద్ధంగా ఉన్నట్లు కొరిమి రాజకుమార్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె. సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారాం తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు వై.సి.ఓ. మహిళా క్లబ్‌లో బొమ్మల కొలువు వైభవం

## - వెంకటేశ్వర కళ్యాణ దృశ్యంతో అద్భుత సంప్రదాయ ప్రదర్శన

**ఇల్లందు అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త:**



సంక్రాంతి సంబరాల సందర్భంగా ఇల్లందు ఏరియా వై.సి.ఓ. మహిళా క్లబ్‌లో బొమ్మల కొలువు కార్యక్రమం నిర్వహించారు. ఇల్లందు ఏరియా సేవా మహిళా క్లబ్ అధ్యక్షురాలు వి. రమ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరై వైభవాన్ని మరింత పెంచారు. డైరెక్టర్ పీపీ సతీమణి విజయ వెంకటేశ్వర రావు, డైరెక్టర్ ఓ.పి. సతీమణి మాలతీ సూర్యనారాయణ, డైరెక్టర్ ఈ అండ్ ఎం సతీమణిపద్మ తిరుమల రావు, కొత్తగూడెం సేవా మహిళా క్లబ్ అధ్యక్షురాలు మధురవాణి, మణుగూరు సేవా మహిళా క్లబ్ అధ్యక్షురాలు సుమ రామచందర్, సత్తుపల్లి సేవా అధ్యక్షురాలు లక్ష్మి ్మ శ్రీనివాస్ పాల్గొనికార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో



ప్రారంభించారు. ఈ బొమ్మల కొలువులో ప్రత్యేక ఆకర్షణగా వెంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవారి కళ్యాణ దృశ్యంను అద్భుతంగా అమర్చారు. చుట్టూ దేవతలు, ఋషులు, దాసులు, భక్తులు బొమ్మల రూపంలో నిలబడి కళ్యాణాన్ని వీక్షి స్తున్నట్లు ఏర్పాటు చేశారు. తిరుమల కొండల వాతావరణాన్ని అనుకరించేలా రంగుల లైట్లు, పూలు, బొమ్మలతో శోభాయమానంగా సిద్ధం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారుమాట్లాడుతూ... సంప్రదాయబద్ధంగా, సందేశాత్మకంగా బొమ్మల కొలువులు ఏర్పాటు చేయడం అభినందనీయమని, అంతరించిపోతున్న మన సంస్కృతిని యువతరానికి చేరవేసే గొప్ప మార్గమని పేర్కొన్నారు.అనంతరం మహిళలు రంగవల్లులు, సెట్టింగ్‌లను పరిశీలించి పూజలు నిర్వహించారు. ఆటపాటలు, సరదా కార్యక్రమాలతో సందడి చేశారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఇల్లందు ఏరియా జి.ఎం. వి. కృష్ణయ్య, వైఎస్వో టు జిఎం రామస్వామి, ఏరియా ఇంజినీర్ నరసింహరాజు, సెక్యూరిటీ అధికారి అంజి రెడ్డి, విటిసి మేనేజర్, వై.సి.ఓ.ఏ క్లబ్ ఇన్‌ఛార్జ్ పి. మహేశ్వర్, మహిళా క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా మళ్లీ ఎగరాలి

## - రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ పిలుపు

**ఇల్లందు, జనవరి 19, ప్రభాతవార్త:**

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఇల్లందులోని 24 వార్డులలో జరిగిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ లు కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని 1, 2, 4, 20, 21, 22, 23, 24 వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో పయనించాలంటే మరో మారు గులాబీ జెండా ఎగరాల్సిందేనని పేర్కొన్నారు. ఇల్లందు మున్సిపాలిటీని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందని, పట్టణాన్ని రూ. కోట్లతో అన్ని మున్సిపాలిటీల కంటే ఇల్లందును అగ్రభాగంలో నిలపడం జరిగిందని తెలిపారు. ఇల్లందు మున్సిపాలిటీగా ఏర్పడిన నాటి నుండి ఏ ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి కేవలం గులాబీ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని, ప్రతి ఇంటి ముందుకి అభివృద్ధిని ప్రతి ఇంట్లోకి సంక్షేమాన్ని తీసుకొచ్చిన ఘనత భారత రాష్ట్ర సమితి పార్టీదేనని, ప్రతి ఇంట్లోకి కళ్యాణ లక్ష్మి ్మ, ఆసరా పెన్షన్, కెసిఆర్ కిట్, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు ప్రతి ఇంటికి అందాయని మోసపూరిత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక



కళ్యాణ లక్ష్మి ్మతో పాటు ఇస్తానన్న తులం బంగారం ఏమైందని, ఆసరా పెన్షన్ రూ. 2000 నుంచి రూ. 4000 పెంచుతానన్న హామీ ఏమైందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దాడులు, నిర్బంధాలతో కాలయాపన చేయడమే తప్ప ప్రజా సంక్షేమాన్ని మరిచి అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. వార్డులలో ఎక్కడికక్కడ సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, వార్డులలో గులాబీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎంత మేరా అభివృద్ధి జరిగిందో, కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎన్నో సమస్యలతో మున్సిపాలిటీలోని వార్డులు దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఎస్. రంగనాధ్, పట్టణ టౌన్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, మాజీ కౌన్సిలర్లు జెకె శ్రీనివాస్, కటకం పద్మావతి, తోట లలిత శారద, వాంకుడోత్ తార, కడకంచి పద్మ, నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నభి, జాఫర్ హుస్సేన్, కుంట నవాబ్, నెమలి ధనలక్ష్మి ్మ, కొక్కు సరిత, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




ఇల్లందు, గుండాల, టేకులపల్లి

# కెఎన్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగుల అందజేత

**ఇల్లందు, జనవరి 19 ప్రభాతవార్త:**



మాణిక్యారం గ్రామంలోని ఎల్లాపురం ప్రభుత్వ పాఠశాలలో సోమవారం కెఎన్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ చీమల కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా చీమల కోటేశ్వరమ్మ మాట్లాడుతూ, తమ ట్రస్ట్ విద్యా రంగంలో నిరంతరం సేవలు అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరచడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. ఎస్వీఆర్ వెంకటేష్, గ్రామ పంచాయతీ సర్పంచ్ పూనెం స్వర్ణలత, పడిగ సంతోష్, మోకాళ్ళ కృష్ణ, పొడుగునరసింహరావు, ట్రస్ట్ సభ్యులు పులసం రవికుమార్, శిరోమణి, గంగరాజు, చిట్టెమ్మ, రామకోటి, దొరబాబు, సత్యం, వెంకటమ్మ, చీమల సాగర్, నంగయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

## - ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు అర్బన్,జనవరి 19, ప్రభాతవార్త:**





పోటో గ్రాఫర్స్, విడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఫోటోగ్రాఫర్స్ పితమహుడు లూయిస్ జాకస్ మండె డాగ్యురె చిత్ర పటానికి ఎమ్మెల్యే నివాళిఖమ్మం,మణుగూరు జట్ల మధ్య టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించిన ఎమ్మెల్యే టోర్నమెంట్ కు విచ్చేసిన ఎమ్మెల్యే ని సన్మానించిన ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు ఇల్లందు ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు జిల్లాల స్థాయి సింగరేణి గ్రౌండ్ నందు నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ఖమ్మంమణుగూరుజట్ల మధ్య మ్యాచ్ ను టాస్ వేసి ప్రారంభించిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబు .సింగరేణి జీఎం వీసం కృష్ణయ్య , ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ , ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ మండల రామ మహేష్ , మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరావు ,యదలపల్లి అనసూయ , సర్పంచులు బానోత్ శారద, అరెం ప్రియాంక, నాయకులు కాకటి భార్గవ్,ఈసం లక్ష్మణ్,దండుగుల శివ,టౌన్ మహిళా అధ్యక్షురాలు గాలపల్లి స్వరూప,పోటో గ్రాఫర్స్ టౌన్ ప్రెసిడెంట్ మారుతి ప్రకాష్, పోటోగ్రాఫర్స్ ఆర్గనైజర్స్ సుమిత్ర,బియన్ని సుదర్శన్, పప్పు, జగదీష్, సెక్రెటరి ఆకుల రమణ, మదన్, నవిన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్‌లో వేమన జయంతి వేడుక

*అశ్వారావుపేట రూరల్, జనవరి 19 ప్రభాతవార్త:*

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం వేమనజయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేమన చిత్రప



టానికి పుష్పాలంకరణ చేసి నివాళులర్పించిన అనంతరం హెచఎం హరిత మాట్లాడుతూ ప్రజాకవిగా బిరుదుపొందిన వేమన పద్యాలు నీతి, జ్ఞానం వ్యంగ్యంతో కూడుకొని ఆధ్యాత్మికతను అందిస్తాయని ఆయన సామాజిక అసమానతలపై ధైర్యంగా పోరాడారని అన్నారు. వేమన పద్యాలలోని నీతిని నేటి తరం వారు అనుసరించాలని అన్నారు. అనంతరం వేమన ఫౌండేషన్ అనంతపురం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేమన పద్యాల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఫౌండేషన్ పంపిన బహుమతులను ప్రశంసాపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి ప్రభాకరాచార్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేటలో ఎమ్మెల్యే జారె పర్యటన

*అశ్వారావుపేట రూరల్, జనవరి 19 ప్రభాతవార్త:*

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేడు అనగా మంగళవారం అశ్వారావుపేట పట్టణంలో పర్యటించి పలు అభివ ద్ధి కార్యక్రమాలకు



శ్రీకారం చుట్టనున్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పేటమాలపల్లి, పేరాయిగూడెం, దొంతికుంట ప్రాంతాల్లో రూ.84 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులను ప్రారంభించనున్నారు. అనంతరం మహిళలకు చీరలను ఎమ్మెల్యే జారె చేతుల మీదుగా పంపిణీ చేయను న్నారు. కావున ఎమ్మెల్యే పర్యటనను మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్

*దమ్మపేట, జనవరి 19 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వడ్లగూడెం గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను పంచాయతీ సర్పంచ్ సున్నం జయమ్మ, ఉప సర్పంచ్ నూనె



నాగ శ్రీనులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎపిఓ వేముల సుధాకర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉపాధి ఫనులు ప్రారంభం చేయడం జరిగిందని, నర్సరీ పనులు కూడా మొదలు కాబడ్డాయని కావున ఉపాధి హామీ కూలీలందరూ ఉపాధి హామీ పనులకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వల్లమాలిన నాగేశ్వరావు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఏన్కూరులో బస్ స్టాండ్ లేమితో.. నీడ ఎక్కడ..?

### బస్సు స్టాండ్ లేక ప్రయాణికుల ఇక్కట్లు. ప్రయాణికులకు నిలవనీడలేదు.. కూర్చొనే పరిస్థితి లేదు. గంటల తరబడి ఎండలోనే ఉంటున్న దుస్థితి.

*ఏన్కూరు, జనవరి 19, ప్రభాత వార్త :*

ఏన్కూరు మండల కేంద్రం నుండి వివిధ గ్రామాల ప్రజలు వందలాది మంది ప్ర తి రోజు బస్సులలో ప్రయాణిస్తున్నప్పటికీ బస్ స్టాండ్ లేక నిత్యం ప్రయాణం చేసే ప్రజలు గంటల తరబడి ఎండలోనే నిలబడే పరిస్థితి దాపురించింది.మం డల కేంద్రమైన ఏన్కూరులో ప్రధాన సెంటర్ నందు బస్ స్టాండ్ లేకపోవడంతో తో ప్రయాణికుల బాధలు వర్ణతీతంగా మారుతున్నాయి.ఏన్కూరు నుండి ఖ మ్మం..హైదరాబాదు..విజయవాడ తదితర ప్రాంతాలకు ప్రతిరోజు వందలాది మంది ప్రయాణికులు.. వ్యాపారస్తులు ప్రయాణిస్తుంటారు.అయితే ప్రధాన సెంటర్లో బస్సుల కోసం ఎదురు చూసే సమయంలో కనీసం నిలబడేందుకు సరి అయిన నీడ లేక రోడ్డు పైనే ప్రయాణికులు పడిగాపులు కాయాల్సిన పరి స్థితి నెలకొంది.పక్కనే ఉన్న దుకాణాల సముదాయాలు ముందు..రోడ్డుపై ప్ర యాణికులు నిరీక్షి స్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రధాన సెంటర్లో ప్రయాణికులు ఎక్కాల్సిన బస్సులు వచ్చే వరకు నిరీక్షి ంచే ప్రయాణికులు కూ ర్చోవడానికి కనీసం సదుపాయాలు లేక..మహిళలు అత్యవసర పరిస్థితుల్లో తీర్చుకోవడానికి కనీస అవసరాలైన మూత్రశాలలు లేకపోవడంతో అనేక పా ట్లు పడుతున్నారు.మండుతున్న ఎండలకు తట్టుకోలేక గంటల కొద్ది దుకాణా ల సముదాయాలు ముందు..నిరీక్షి స్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామ ని ప్రయాణికులు వాపోతున్నారు.ఇది గమనించిన దుకాణదారులు మా షాపుల ముందు నిలబడి ఉండవద్దని మీరు అలా ఉండటంతో మాకు బేరాలు ఉండటం లేదని..వచ్చే వాళ్లు కూడా మిమ్మల్ని చూసి రాకుండా..బేరాలు చేయకుండా వెళ్లి పోతున్నారని..నెల రాగానే కిరాయిలు కట్టలేక చచ్చి పోతున్నామని చెప్పడంతో.. ప్రయాణికులు ఉసూరు మంటూ చేసేది ఏమీ లేక ఏ మి అనలేక పక్కనే నిల్చుంటున్నారు.నిలువ నీడ లేకుండా ఎండా..వాన..చలి అంటూ తేడా లేకుండా గంటల కొద్దీ బస్సులు వచ్చే వరకు నిలుచొని ఎదురు చూస్తున్నారు.ఇక్కడ నుంచి ప్రయాణికులు ప్రతి నిత్యం తిరిగే బస్సులలో ప్ర యాణం చేస్తున్నప్పటికీ వారి ద్వారా ఆదాయం వస్తున్నప్పటికీ ఇక్కడ ప్రధా న కూడలిలో ప్రయాణికుల కోసం బస్ స్టాండ్ నిర్మించడంలో అధికారులు ని రక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.బస్ స్టాండ్ లేక పోవడం తో ప్రయాణికుల ఇక్కట్లు వర్ణాతీతంగా ఉన్నాయి.నిలవ నీడ లేక..ఎండలో ఎండుతూ..వానకు తడుస్తూ ప్రయాణికులు పడే బాధలు అన్నీ ఇన్ని కావు. ప్రధాన సెంటర్లో బస్సు స్టాండ్ కొరత వల్ల ప్రయాణికులను తీవ్రంగా బాధిస్తుం ది.ముఖ్యంగా వృద్ధులు..మహిళలు.. విద్యార్థులు..ఇబ్బందులు పడుతున్నా రు.ప్రధాన సెంటర్లో బస్ స్టాండ్ ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిరక్ష్యా నికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.ప్రభుత్వాలు మారిన..ప్రజల కష్టా లు తీరడం లేదు.ఇక్కడి నుంచే దూర ప్రాంతాలకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఎండ..వానకు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందని ప్రజలు వా పోతున్నారు.నిలవ నీడ లేక పాట్లు పడుతున్నామని..బస్సులు వచ్చే వరక రోడ్ల పైన పడిగాపులు కాస్తున్నారు.ప్రతి రోజు విద్యార్థులు..ఉద్యోగులు..ప్రజ లు..వ్యాపారస్తులు..అధికారులు ఇక్కడి నుంచే రాక పోకలు సాగిస్తుంటారు. బయట ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రజలు మండల కేంద్రానికి రాక తప్పదు.ఇక్క డ బస్ స్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు రోడ్డుపైన నిలబడాల్సిన పరిస్థితి దాపురించింది.ఎండకు ఎండుతూ వర్షానికి తడవాల్సి వస్తుందని బస్ స్టాండ్ ఏర్పాటు చేయాలని పాలకులను..అధికారులను కలిసి విన్నవించినప్పటికీ ఎ లాంటి ఫలితం ఉండడం లేదని స్థానికులు వాపోతున్నారు.రోడ్డుపైన ప్రమాద కరంగా ఉన్నప్పటికీ రోడ్డు పక్కనే నిలబడుతున్నారు..వృద్ధులు..మహిళలు.. చిన్నారుల ఇబ్బందులు వర్ణాతీతం.బస్ స్టాండ్ లేక..బస్సులను రోడ్డు మధ్య లోనే ఆపి..ప్రయాణికులు ఎక్కడం..దిగడం చేస్తుండడంతో దీంతో ట్రాఫిక్ స మస్యఏర్పడుతుంది.ప్రధాన సెంటర్లో బస్ స్టాండ్ ను నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని మండల ప్రజలు..గ్రామస్తులు..ప్రయాణికులు కో రుతున్నారు.



## యువ న్యాయవాది కొనకళ్ల అంకితను సత్కరించిన సోయం

*అశ్వారావుపేట రూరల్ జనవరి 19 ప్రభాతవార్త*

ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరీక్షలో విజయం సాధించిన తిరుమలకుంటకు కొనకళ్ల అంకితను నియోజకవర్గం బి ఆర్ ఎస్ నాయకులు సోయం వీరభద్రం ఘనంగా సత్కరించారు. ఈ సంధర్భంగా సోయం వీరభద్రం మట్లాడుతు గ్రామానికీ చెంధిన అంకిత ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా పరీక్షలో ఉత్తీర్ణత సాధించడం హర్షనీయమని అన్నారు న్యాయవాద రంగం లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. అనంతరం అంకిత తల్లిదండ్రులు కొనకళ్ల శ్రీనివాసరావు విజయలక్షి ్మ లను సత్కరించారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ నాయకులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.




## తాహసిల్దార్ ను కలిసిన యాదవ్ సంఘం నాయకులు

*దమ్మపేట రూరల్ జనవరి 19 ప్రభాతవార్త :*

దమ్మపేట తాహసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామ్ నరేష్



ను దమ్మపేట యాదవ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తాహసిల్దార్ రామ్ నరేష్ ను శాలువతో సత్కరించారు. ప్రజలందరికీ పారదర్శకంగా సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు జోనుబోయిన శ్రీను, దొడ్డకుల రాజేశ్వరరావు, జిల్లా యాదవ సంఘం నాయకులు ఎర్ర గొర్ల రాధాకృష్ణ, రాసూరి వేణు, నూనె శ్రీనివాస్, సాయిలు నర్సి, భవాని కృష్ణ యాదవ్, తాళ్ల శంకర్, పాకనాడు శ్రీనివాస్, సుబ్బారావు, కొప్పుల పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## తాహసిల్దార్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

*దమ్మపేట రూరల్ జనవరి 19 ప్రభాతవార్త :*



దమ్మపేట తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన రామ్ నరేష్ ను దమ్మపేట మండలం చిన్న గొల్లగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రం మల్లయ్య, యాద బచ్చల పండు, నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించారు.

## మండలంలో మూడు రోజుల పాటు సిఎం కప్ ఆటల పోటీలు

*దమ్మపేట, జనవరి 19 ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబడుతున్న సిఎం కప్ 2025!!26 ఆటల పోటీలు నేటి నుండి అనగా 20,21,22 తేదీల్లో దమ్మపేట మండలంలో జరుగుతాయని మండల విద్యాశాఖ అధికారిని కీసరి లక్షి ్మ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను నాలుగు క్లష్టర్లుగా దమ్మపేట, పెద్దగొల్లగూడెం, పార్కెలగండి, గండుగులపల్లి క్లష్టర్‌లలో పోటీలు జరుగుతాయని రిజిస్టర్ చేసుకున్న కావు క్లష్టర్ పరిధిలో హాజరు కావాలని తెలిపారు. దమ్మపేట క్లష్టర్‌లో మందలపల్లి ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో, పార్కెలగండి ఆశ్రమ గిరిజన గురుకుల పాఠశాల, పెద్దగొల్లగూడెం స్కూల్, గండుగుపల్లి హైస్కూల్ ప్రాంగణాల్లో ఉదయం 9గంటలకు క్రీడా పోటీలు ప్రారంభమోతాయని కావున క్రీడాకారులందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.



# వైరా మున్సిపల్ చైర్ పర్సన్ పీఠంపై గురి

## అధికార పార్టీలో ఎక్కువగా ఆశావాహులు

## వ్యూహరచనలు ప్రతిపక్ష బీఆర్ఎస్

*వైరా టౌన్ జనవరి 19 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపల్ చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళకు రిజర్వుడు కావడంతో పోటీ తీవ్రంగానే ఉండనుంది. అధికార కాంగ్రెస్ నుంచి ఇప్పటికే కొందరు పావులు కదుపుతున్నారు. వైరా పట్టణంలో ఆర్థికంగా సామాజికంగా ఉన్న సామాజిక వర్గాలే రాజకీయాలను శాసిస్తుంటాయి. ఈసారి చైర్ పర్సన్ పదవి జనరల్ మహిళకు కేటాయించడంతో రోజుకో పేరు తెరపైకి వస్తోంది. మరో పక్క ముఖ్య నేతలుఆశించిన వార్డులు రిజర్వేషన్లు తారుమారు కావడంతో ప్రత్యామ్నాయ ల పై దృష్టి సారించారు. ఓటరు జాబితా ఆధారంగా సామాజిక సమీకరణలను అంచనా వేసుకుంటున్నారు. అంతేకాక వార్డుల్లో ప్రముఖులను కలిసి పోటీ చేస్తే సహకారం ఎలా ఉంటుందని విషయంపై సమాలోచనలు చేస్తున్నారు. ప్రధానంగా జనరల్ మహిళలకు రిజర్వ్ అయిన వార్డుల్లో డిమాండ్ ఉంది. ఆశావాహులు ఎక్కువ గెలిచే వారికి టిక్కెట్ చైర్ పర్సన్ పదవిఆశిస్తున్నట్లు పలువురు పేర్లు తెరపైకి వచ్చాయి. లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ డాక్టర్ కాపా మురళి కృష్ణ సతీమణి కాపా చంద్రకళ జిల్లా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ సతీమణి ఇందుమతి, కాంగ్రెస్ నాయకుడు కొప్పురావూరి శబరినాథ్ సతీమణి ప్రవళిక, మిట్టపల్లి నాగేశ్వరరావు( నాగి) సతీమణి కృష్ణవేణి తదితరులు ప్రయత్నాలు చేసినట్లు సమాచారం. అయితే పంచాయతీ ఎన్నికల్లో విలక్షణమైన ఫలితాలు నేపద్యాన మున్సిపల్ ఎన్నికల్లో గెలిచే సత్తా ఉన్నవారికి టిక్కెట్ ఇస్తామని వర్గాలకు అతీతంగా కేటాయింపు ఉంటుందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చెప్పినట్లు తెలుస్తోంది. సర్వే నివేదికల ద్వారా టిక్కెట్లు ఇస్తామని పార్టీ వర్గాల ద్వారా చెప్పడంతో ఆశవాహులు వార్డుల్లో కలయ తిరుగుతున్నారు. అమితుమీకి బిఆర్ఎస్ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమవుతోంది. వైరా మండలంలో పంచాయతీ ఎన్నికల్లో కొన్ని చోట్ల రెబల్స్ కు మద్దతు ఇచ్చినట్లు ఈసారి మరింత ఊహాత్మకంగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. కలిసి వచ్చే వారికి అవసరమైన చోట మద్దతు ఇస్తూ మున్సిపల్ పీఠంపై గురి పెట్టారు. బి ఆర్ ఎస్ పార్టీ తరఫున మాజీ కౌన్సిలర్ మాదినేని దుర్గాప్రసాద్ సతీమణి మాదినేని సునీత రిజర్వేషన్ మారడంతో అధికార చైర్ పర్సన్ అభ్యర్థులపై పోటీ చేయించేలా వ్యూహరచన చేస్తున్నట్టు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.



# వైరా రిజర్వాయర్ ను సందర్శించిన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి

*వైరా టౌన్ జనవరి 19 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలోని వైరా రిజర్వాయర్ ను తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ ప్రాంతంలోని మిషన్ భగీరథ బోడెపుడి సుజల స్రవంతి



మంచినీటి పథకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, నిజాం నవాబులు కట్టించిన వైరా రిజర్వాయర్ రైతులకు కల్పతరువు లాంటిదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రిజర్వాయర్కు కృష్ణ గోదావరి జలాలను అనుసంధానం చేయటం వలన సాగునీరు త్రాగునీరు అందించటంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రైతులకు ఎంతో ఉపయోగకరం గా ఉంటుందని అన్నారు .రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కృష్ణ గోదావరి జలాలు సాగు నీటి వినియోగంలో వాటాల వద్ద ఘర్షణలు లేకుండా వృధాగా పోతున్న నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ల ప్రాజెక్టులు నిర్మాణాలు చేపట్టి రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కోరారు. నీరు ఉన్నచోటనే సంస్కృతి సంపద ఉంటుందనీ అన్నారు. రెండు రాష్ట్ర ప్రభుత్వాలు గోదావరి కృష్ణ జలాలను విని యోగించుకునేందుకు కృషి చేయాలని కోరారు. ఆయన వెంట టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామనారాయణ, రాష్ట్ర నాయకులు మాటేటి వేణుగోపాల్, పలువురు నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# భూక్య దుబ్లీ కుటుంబానికి బియ్యంవితరణగా అందజేసిన బిజెపి నాయకులు మోహన్, సురేష్

*కామేపల్లి, జనవరి 19 ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామాని కి చెందిన వృద్ధురాలు భూక్యా దుబ్లీ మృతి చెందడంతో ఆమె దశ దిన ఖర్మ కు జిల్లా బీజేపీ యువ నాయకులు ధరావత్ మోహన్, ధరావత్ సురేష్ లు 50 కేజీల బియ్యం ను వితర ణగా వారి కుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్రమం



లో మండల బీజేపీ అధ్యక్షులు జర్పల రామారావు, మండల యువ నాయకులు దారావత్ సందీప్, నరసింహారావు, రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీను నాయక్, గిరిజన మోర్చా మండల అ ధ్యక్షులు బాధవత్ రాజేష్, భూక్యా నవీన్, భూక్యా భంగి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కంచర్ల వీణ కుమారి ఆర్థిక సహాయం

## మతిస్థిమితం కోల్పోయి ఇబ్బంది దిక్కుతోచని స్థితిలో కుటుంబం సహాయం కోసం ఎదురుచూపు

*వైరా టౌన్ జనవరి 19 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నా మెరిపో ప్రకాష్ కుమార్, సంధ్యారాణి దంపతులకు ఇద్దరు కుమార్తెలు. వీరిలో పెద్ద కుమార్తె లుధియా రాణి గత కొన్ని నెలలు క్రితం మతిస్థిమితం కోల్పోయింది. కూతురుకి చికిత్స చేయడం కోసం వైద్య ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న వైరా మాజీ జెడ్పిటిసి కంచర్ల వీణ కుమారి కూతురు వైద్య ఖర్చుల నిమిత్తం 5000రూపాయలను తన వంతు ఆర్థిక సహాయంగా తల్లిదండ్రులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకాష్ కుమార్ సంధ్యారాణి దంపతులు నిరుపేద కుటుంబంకు చెందిన వారని తెలిపారు. రోజు కూలీ పనికి వెళ్తే తప్ప వారికీ ఇల్లు గడవదని అలాంటి పరిస్థితుల్లో కూతురి ఆరోగ్య పరిస్థితి ఇలా జరగటం చాలా బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వం లూదియాకు సరైన చికిత్స అందించి వారి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ఆమె కోరారు.



అలాగే ప్రతి ఒక్కరు తమకు తోచిన సహాయం అందించి వారికీ సహాయపడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తమ కూతురు వైద్య ఖర్చుల నిమిత్తం విషయం తెలుసుకొని మొదటగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన కంచర్ల వీణ కుమారికు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే ముందుకు వచ్చి తమ కూతురును ఆదుకోవాలని లూదియ తల్లి దండ్రులు వేడుకున్నారు.

# సన్‌రైజ్ సంస్థ ద్వారా వస్తువుల పంపిణి

*తల్లాడ, జనవరి 19, ప్రభాతవార్త*

సీనియర్ జర్నలిస్ట్ సామినేని మురారి మనుమరాలు కంచేటి తనుశ్రీ ప్రియ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని నారాయణపురం అంగన్‌వాడీ కేంద్రాలలో సుమారు రూ. 20000లు విలువచేసే బేబీ చైర్స్, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు కుర్చీలు, చాపలు, వాటర్ క్యాన్స్, కుక్కర్లు, టేబుల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏనుగు సురేష్‌బాబు, ఎంఈఓ దామెదర ప్రసాద్, మాలతీ దాస్, ఏనుగు కిరణ్‌బాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, పంచాయితీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.







# 13 వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయనున్న మాదినేని నాగరాణి?

*వైరా టౌన్ జనవరి 19 (ప్రభాతవార్త)*

వైరా పట్టణానికి చెందిన మేడిది సుబ్బయ్య ట్రస్ట్ మరియు సూర్యోదయ సామాజిక సేవా సంఘం సభ్యురాలు అయిన మాదినేని నాగరాణి 13వ వార్డు జనరల్ మహిళ కావడంతో



ఆమె అవార్డు నుంచి పోటీ చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. సామాజిక స్పృహ కలిగిన నాగరాణి వైరా మున్సిపాలిటీ పరిధిలో హెల్త్ క్యాంపులు ట్రస్టు ద్వారా అన్నదాన కార్యక్రమాలు కోవిడ్ సమయంలో ఎంతోమందిని ఆమె ఆదుకున్నారు. ఇదే స్ఫూర్తితో ఆమె సేవ కార్యక్రమాలకు ముందున్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ. 2023 ఎన్నికల్లో మదన్ లాల్ గెలుపుకు భర్త లక్ష్మణరావు తో కలిసి ఎంతో కృషి చేశారు. 13 వార్డు ప్రజలతో ఆమెకు సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయి. ఈ నేపథ్యంలో 13వ వార్డులో బి ఆర్ఎస్ పార్టీ టిక్కటిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఆమె తెలిపారు.

# ఐద్వా మహాసభలను జయప్రదం చేయండి

*తల్లాడ, జనవరి 19, ప్రభాతవార్త*

ఈ నెల 25వ తేదీన హైద్రాబాద్‌లో జరిగే ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా సీనియర్ మహిళా జిల్లా సంఘ నాయకురాలు శీలం ఫకీరమ్మ కోరారు. సోమవారం మహిళా సంఘం



ఆధ్వర్యంలో మండల పరిధిలోని గోపాలపేటలో శాఖ కార్యదర్శి పారసాని లత అధ్యక్షతన దొడ్డపిండి నారాయణమ్మ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫకీరమ్మ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, గ్రామాల్లో బెల్ట్ షాప్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలకు మహిళలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం విజయలక్ష్మి, ఎల్లంకి లక్ష్మి, తాళ్ళ సులోచన, దాచేపల్లి తిరుపతమ్మ, గోగుల జానకమ్మ, పుల్లమ్మ, మాచారపు సునీత, కొమ్మూరి లీలావతి, పేరసాని లాలమ్మ, కూచిపూడి చందన, కూచిపూడి కవతి, గోసు రేణుక, లిల్లి, కళ్యాణి, తిరుమల, విజయ, ముత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి "చైర్ పర్సన్ గిరి"పై నారీమణులు దృష్టి....

**- అధికార పార్టీలో తీవ్ర పోటీ...**

**- అభ్యర్థి కోసం ప్రతిపక్ష పార్టీలు వేట....**

**సత్తుపల్లి జనవరి 19 ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ ఎన్నికలను నిర్వహించాలని మున్సిపాలిటీ చైర్మన్లు, వార్డుల రిజర్వేషన్లు ఖరారు చేయటంతో అధికార ప్రతిపక్ష పార్టీలలో అభ్యర్థుల ఎంపిక విషయాల్లోనిమగ్నమయ్యారు. సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ గిరి జనరల్ మహిళకు కేటాయించడంతో అధికార కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ గిరి కుర్చీ కోసం నారీమణులు ఎక్కువ సంఖ్యలో పోటీపడుతున్నారు. జనరల్ మహిళ కు కేటాయించడం వల్ల ఇక్కడ ఈ పోటీ తీవ్రస్థాయిలో మినీ అసెంబ్లీని తలపెట్టే విధంగా ఉండేటట్టు కనిపిస్తుంది. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్ గిరి కోసం జనరల్ కు కేటాయిస్తారని చాలామంది ఎదురుచూసి నప్పటికే చివరకు జనరల్ మహిళకు రిజర్వ్ చేయటంతో ఆశావహులు చాలామంది నిరుత్సాహానికి గురయ్యారు. అయినప్పటికీనారీమణులను ముందు పెట్టి చక్రం తిప్పడానికి మగువలు సైతం వెనుకాడే ప్రసక్తే లేదని సిద్ధపడుతున్నారు.



తోట సుజలా రాణి



రాధిక నాయుడు



వందనపు మంజుల



బండి నాగస్వరూపారెడ్డి



చల్లగుండ్ల నిర్మల

**- నాలుగో సారి జరుగుతున్న ఎన్నిక...**

సత్తుపల్లి గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా 2005లో నమోదు అయిన దగ్గర్నుంచి ఇప్పటివరకు మూడు దఫాలుగా ఎన్నికలు జరిగాయి. మొదటి మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎస్టీ మహిళకు రిజర్వుకాగా పూసి యశోద కొనసాగారు. రెండవసారి బిసి మహిళకు రిజర్వు కాగా దొడ్డాకుల స్వాతి చైర్పర్సన్ గా చేశారు. మూడోసారి జనరల్ కు కేటాయించగా చైర్మన్గా కూసంపుడి మహేష్ కొనసాగారు. ఈసారి జనరల్ మహిళకు కేటాయించడంతో మున్సిపాలిటీకి నాలుగోసారి ఎన్నికలు జరుగుతున్నాయి. మూడుసార్లు జరిగిన ఎన్నికల్లో మొదటిసారి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీని కైవసం చేసుకోగా, రెండుసార్లు టిఆర్ఎస్ పార్టీకి చెందినవారు మున్సిపల్ చైర్మన్ గిరి నీ దక్కించుకున్నారు.

**- పీఠం కోసం నారీమణులు...**

సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ కుర్చీ కోసం అధికార కాంగ్రెస్ పార్టీలో నారీమణులు ఎక్కువగా ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. అంగ బలం ఆర్థిక బలం దండిగా ఉండి అధికార కాంగ్రెస్ పార్టీ లో చక్రం తిప్పుతూ తమకంటూ ఓ స్థానం సంపాదించుకున్న వారుటిక్కెట్టుదక్కించుకోవడం కోసం మగువలుతెర వెనుక చక్రం తిప్పుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. చైర్పర్సన్ పీఠం కోసం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వందనపు సత్యనారాయణ సతీమణి వందనపు మంజుల విద్యావేత్త బీకాం గోల్డ్ మెడల్. పట్టణ కాపు సంఘం అధ్యక్షులు తోట గణేష్ సతీమణి మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్, 15 ఏళ్లుగా వరుసగా ఒకే వార్డులో కౌన్సిలర్గా విజయం సాధించిన, విద్యావేత్త బీఎస్సీ, నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు, తోట సుజలా రాణి. మదర్ తెరిసా టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్, నాయుడు వెంకటేశ్వరావు సతీమణి రాధికా నాయుడు హైదరాబాదు లయోలే కాలేజీ పాలిటెక్నిక్ విద్య. మాజీ సర్పంచ్ ముత్తారెడ్డి కుమార్తె బండి నాగస్వరూప రెడ్డి, విద్యావేత్త బిఎస్సి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు సతీమణి విద్యావేత్త చల్లగుండ్ల నిర్మల, వీరి కుటుంబం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో అత్యంత సన్నిహితం గా ఉంటుంది. అదేవిధంగా ఆశావాహులలో మరికొందరు నారీమణులు సిద్ధపడుతున్నట్లు తెలుస్తుంది.

**- సై అంటున్న ప్రతిపక్ష పార్టీలు...**

స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీని ఢీ కొట్టి విజయం సాధించటంతో మున్సిపల్ ఎన్నికల్లో సైతం ప్రతిపక్ష పార్టీలు రంగంలో దిగటానికి సిద్ధపడుతున్నాయి. దీనిలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సూచనల మేరకు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అభ్యర్థుల ఎంపికలో ప్రజల్లో పేరు ఉన్నవారిని ఎంపిక చేయటంలోనిమగ్నమయ్యారు. అదేవిధంగా బిజెపి పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు ఆ పార్టీ పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు ప్రకటించారు. అలాగే తెలుగుదేశం పార్టీ, సిపిఐ, సిపిఎం, పార్టీలు సైతం ఎన్నికల్లో పోటీ చేయటానికి సుముఖంగా ఉన్నట్లు ప్రకటించాయి.




## నేటి నుండి సీఎం కప్ క్రీడా పోటీలు...

**సత్తుపల్లి జనవరి 19 ప్రభాతవార్త :**

గ్రామీణ స్థాయిలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం గ్రామపంచాయతీలలోని వారిని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, స్థాయిలో సీఎం కప్ పోటీలు నిర్వహించడానికి మంగళవారం నుండి సిద్ధమైంది. మండలంలో ఉన్న గ్రామ పంచాయతీలను నాలుగు క్లస్టర్లుగా విభజించి క్లస్టర్ హెడ్ క్వార్టర్లో ఈ క్రీడా పోటీలు నిర్వహించడానికి సిద్ధమైనట్లు ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు సోమవారం పత్రికలకు తెలిపారు. గ్రామస్థాయిలో గెలిచిన వారిని మండల స్థాయి మండల స్థాయిలో గెలిచినవారు నియోజకవర్గస్థాయి, నియోజకవర్గంలో గెలిచినవారు జిల్లా స్థాయిలో క్రీడాకారులకు పోటీలు నిర్వహించనున్నారు. ఈ సీఎం కప్పు క్రీడా పోటీలు మండల స్థాయిలో ఈ దిగువ తెలిపిన నాలుగు క్లస్టర్లలో పోటీలు నిర్వహించనున్నారు. గ్రామీణ స్థాయిలో నిర్వహించే క్రీడా పోటీలు అథ్లెటిక్స్, ఫుట్బాల్, కోకో ,కబడ్డీ, వాలీబాల్ ,యోగ, రిక్రియేషన్లు, లనుకాకర్లపల్లి, గంగారం, సదాశివుని పాలెం, కిష్టారం లలో నిర్వహించనున్నారు.కాకర్లపల్లి క్లస్టర్ లో కాకర్లపల్లి రుద్రాక్ష పల్లి, భుగ్గపాడు, రేగళ్లపాడు, పంచాయతీలు, గంగారం క్లస్టర్లో, గంగారం, బేతుపల్లి, రామ్ గోవిందాపురం, పాకలగూడెం, రామానగరం, తాళ్లమడ, నారాయణపురం, పంచాయతీలు, సదాశివుని పాలెం క్లస్టర్లో, సదాశివుని పాలెం, సిద్ధారం, గౌరి గూడెం, కొత్తూరు, రేజర్ల, తుంబూరు, కృష్ణాపురం, పంచాయతీలు, కిష్టారం క్లస్టర్ లో, కిష్టారం, చెరుకుపల్లి, యాతాలకుంట, గ్రామపంచాయతీలకు చెందిన క్రీడాకారులు పాల్గొనాలని ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు తెలియజేస్తున్నారు.

## మహిళలను కోటీశ్వరులు చేయటమే ప్రభుత్వ లక్ష్యం...

**- మహిళా సంఘాలకు 57 లక్షల చెక్కు అందించిన ఎమ్మెల్యే...**

**సత్తుపల్లి జనవరి 19 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష ్యంగా పెట్టుకున్నారని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాల ద్వారా 209 స్వయం సహాయ సంఘాలకు రూ 57 లక్షల ఏడు వేల పంతొమ్మిది రూపాయల విలువైన వడ్డీ లేని రుణాలు చెక్కును సోమవారం రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే చేతుల మీదగా మహిళకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పురుషులతో సమానంగా మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందుండాలని ఉద్దేశంతో వారిని వివిధ పథకాల ద్వారా మహిళను కోటీశ్వరులు చేయడమే లక్ష ్యంగా పెట్టుకొని నేడు సహాయక సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాల రూపేన అందజేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ మహిళలను కోరారు. ప్రజా రంజక పాలన అందిస్తున్న ఇందిరమ్మ పాలనను




స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు దీవించి అత్యధిక స్థానాలు గెలిపించారని, అలాగే రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మహిళను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. అన్ని వర్గాలకు చెందిన పేద ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తూ వస్తున్న ఇందిరమ్మ పాలనను మీరంతా దీవించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ కె నరసింహం,ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, ఎండి కమల్ పాషా, పింగళి శామ్యూల్, మెప్మా సీఈఓ లు ప్రసాదు, నరేష్, మెప్మా రీ సోర్స్ పర్సన్స్ స్వయం సహాయ సంఘాల మహిళలు హాజరైయ్యారు.

## జూదం ఆడితే లక్ష రూపాయలు జరిమానా లేదా జైలు శిక్ష

**కల్లూరు, జనవరి 19, ప్రభాతవార్త:** జూదం ఆడిన వారికి లక్ష



రూపాయలు జరిమానా లేదా జైలు శిక్ష అని తాసిల్దార్ పులి సాంబశివుడు అన్నారు. కల్లూరు మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం శివారులో మామిడి తోటలో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్టు చేసి తాసిల్దార్ కార్యాలయంలో కల్లూరు పోలీసులు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పులి సాంబశివుడు మాట్లాడుతూ జూదం ఆడిన వారికి లక్ష రూపాయలు జరిమానా లేదా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దానితోపాటు రేషన్ కార్డు సంక్షేమం పథకాలు రద్దవుతాయని వివరించారు. పేకాట స్థావరాల వద్ద 2,400 నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు వాటిని కోర్టుకు అప్పగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు పేకాట, కోడిపందాలు, తదితర జూదం ఆటలు కఠిన శిక్షలు ఉంటాయని వివరించారు. జూదం ఆటలు ఆడితే ఎలాంటి వారిని వదిలేది లేదని ఎస్సై హరిత హెచ్చరించారు.

## మహిళాభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**కల్లూరు, జనవరి 19, ప్రభాతవార్త:**

కల్లూరులోని మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం మహిళలకు ఎమ్మెల్యే మట్టా రాగమయి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని వాచ్య నాయక్ తండ, లక్ష్మా తండా, హనుమతండ, హనుమ తండా, బోడి మల్లే, తూర్పు పడమర, పడమర లోకవరం, కిష్టయ్య బంజర తదితర గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘ సభ్యులకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి అర్హత కలిగిన వారికి అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ భాగం నీరజ దేవి, మున్సిపాలిటీ కమిషనర్ రామచంద్రరావు మేనేజర్ నాగేశ్వరరావు, నరేష్, మహిళలు



తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ కాలువ కోసం గ్రామసభ

**పెనుబల్లి, జనవరి 19, ప్రభాతవార్త:** సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ



పనులకు పెనుబల్లి మండలంలోని చౌడవరం గ్రామంలో సోమవారం రెవెన్యూ అధికారులు గ్రామ సభ నిర్వహించారు. పెనుబల్లి మండల తహసిల్దార్ వీరభద్ర నాయక్ ఆధ్వర్యంలో కె. డబ్ల్యు చౌడారం రెవెన్యూ పరిధిలోని సీతారామ లిఫ్ట్ నీటిపారుదల ప్రాజెక్టు 13 ఎకరాల 35 కుంటలు అవసరమైన భూమిని గుర్తించారు. భూమి సేకరణకు గ్రామసభ నిర్వహించి భూ నిర్వాసితుల రైతుల అభిప్రాయ సేకరణ చేపట్టారు. సీతారామ లిఫ్ట్ నీటిపారుదల ప్రాజెక్టుకు అవసరమైన 13 ఎకరాల 35 కుంటల భూమికి సంబంధించిన 29 మంది రైతులతో గ్రామ సభ ద్వారా అభిప్రాయ సేకరణ చేపట్టి అధికారులు ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నం బ్రహ్మయ్యను పరామర్శించిన కందాల

*నేలకొండపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:*
ఇటీవల నేలకొండపల్లి మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మాతృవియోగానికిగురైనారు. ముజ్జుగూడెం గ్రామం నందు సోమవారం



జరిగిన ఉన్నం బ్రహ్మయ్య మాతృమూర్తి ఉన్నం అచ్చమ్మ దశదిన కర్మ కార్యక్రమానికి పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందర్ రెడ్డి హాజరై ఉన్నం బ్రహ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు మృతురాలు ఉన్నం అచ్చమ్మ చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఉన్నం బ్రహ్మయ్య కుటుంబానికి ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ జిల్లా, మండల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## వ్యవసాయ యాంత్రీకరణ కొరకు దరఖాస్తు చేసుకోండి

### మండల వ్యవసాయ అధికారి యం.రాధ వెల్లడి

*నేలకొండపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:*
వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద అవసరమైన వ్యవసాయ యంత్రాల కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని నేలకొండపల్లి మండల వ్యవసాయ అధికారి యం.రాధ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి నందు విలేకరులతో యం.రాధ మాట్లాడుతూ మండలానికి 9 రోటవేటర్ లు, ఒకటి గడ్డిచుట్టే యంత్రం (స్ట్రా బేలర్), ఒకటి మొక్కజొన్న వొలిచే యంత్రం (మేజ్ షెల్లర్ ) సబ్సిడీ పై అందుబాటులో ఉన్నాయని చెప్పారు. చిన్న, సన్నకారు ఎస్సీ, ఎస్టీ, మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ పైన అందజేయనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల రైతులు తమ దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్.సి) వ్యవసాయ అవసరాల నిమిత్తం జారీచేయబడిన పత్రం జిరాక్స్, రెండు పాస్ పోర్ట్ ఫోటోలతో అందజేయాలని చెప్పారు.ఎకరం పై బడి ఉన్న రైతులు ఈ పథకానికి అర్హులు. ఈ నెల 20వ తేదీ నుండి నుండి 22వ తేదీ వరకు స్థానిక వ్యవసాయ మార్కెట్ ఆవరణ లోని రైతు వేదికలో వ్యవసాయ కార్యాలయం నందు దరఖాస్తులు అందజేయాలని ఆమె చెప్పారు. ఇతర వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని ఆమె తెలిపారు.




## విద్యుత్ లైట్ల ఏర్పాటు పనులను పర్యవేక్షించిన సర్పంచ్ ఉప్పల

*నేలకొండపల్లి, జనవరి 19 ప్రభాతవార్త:*
ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ గ్రామానికి కావలసిన తక్షణం మౌలిక సదుపాయాల ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారు. సోమవారం గ్రామంలో విద్యుత్ లైట్ల ఏర్పాటు పనులను గ్రామ సర్పంచ్ ఉప్పలమ్మ దగ్గర ఉండి పర్యవేక్షి ంచారు. అలాగే, గ్రామంలో చేపట్టాల్సిన పారిశుద్ధ పనులు, ఇతరత్రా పనుల పై ఆమె దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ కొలికపొంగు ఉప్పలమ్మ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రజలందరి సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆచార్లగూడెం గ్రామ ఉపసర్పంచ్ ఆనం బస్విరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి యం.నాగేశ్వరరావు, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ను సన్మానించిన ఎంఈఓ జయరాజ్

### పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలిఎంఈఓ జయరాజ్

*కారేపల్లి జనవరి 19 ప్రభాతవార్త*
భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీ లో గల ప్రాథమిక పాఠశాల యందు మౌలిక వసతులు కల్పించాలని మండల విద్యాశాఖ అధికారి జయరాజ్



గ్రామ సర్పంచి బానోతు హీరాలాల్ ను కోరారు. మండల వనరుల కేంద్రంలో సర్పంచ్ హీరా లాలును సోమవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ సహాయ సహకారాలు అందివ్వాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు నీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సభ్యులు గాంధీ, రాంబాబు,భాగ్యనగర్ తండా వాసులు ప్రభుత్వ ఉపాధ్యాయులు బానోత్ శ్యామ్ నాయక్, లావుడ్యా లక్ష ్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ సిబ్బందికి వేతనం చెక్కులు అందజేత

### విధులలో నిరక్ష్యంల్ల వహించవద్దుగ్రామ సర్పంచ్

*కారేపల్లి జనవరి 19 ప్రభాతవార్త*
పంచాయతీ సిబ్బంది తమ విధులలో నిరక్ష ్యంల్ల వహించవద్దని రా ఓజి తండా గ్రామ సర్పంచ్ బాలు నాయక్ అన్నారు. మండల పరిధిలో రా ఓ జీ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది వేతనం చెక్కులను అందజేశారు. గ్రామపంచాయతీ సిబ్బందికి నవంబర్2025 నెల ఒక నెల వేతనాలు టి ఎస్ బి పాస్ అకౌంట్లో గత నెల 23 తారీకున జమయ్యాయి. జమైన వేతనాలు, సర్పంచి ఉప సర్పంచ్ పేరుమీద సంతకాలు మార్చి, మొదటి చెక్కు ఎంపీడబ్ల్యూ సిబ్బందికి చెక్కులు ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ లో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా రహదారులపై వరద నీరు నిలువ ఉండకుండా డ్రైనేజీ వ్యవస్థ ఉండేలా చూస్తున్నట్టు తెలిపారు. పచ్చదనం పరిశుభ్రత విషయంలో గ్రామస్తులు సిబ్బందికి సహకారం అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కొండపల్లి అనిల్ కుమార్ ఉప సర్పంచ్ సావిత్రి, సిబ్బంది శ్రీను రాజు పాల్గొన్నారు.








## పాముకాటుకు గురైన మల్లికను పరార్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ...

*తిరుమలాయపాలెం, జనవరి 19(ప్రభాత వార్త)*
మండల పరిధిలోని బచ్చోడు గ్రామానికి చెందిన 9వ వార్డుకు చెందిన రామనబోయిన మల్లిక, కూలీ పనికి వెళ్లిన క్రమంలో పాముకాటుకు గురైంది.కాటువేసింది పెంజర కావడంతో తీవ్ర అనారోగ్యానికి గురికాగా అత్యవసర చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందించారు.వారం రోజుల అనంతరం ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు చెప్పడంతో ఇంటి దగ్గరే ప్రథమ చికిత్స పొందుతూ..వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా, బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులతో విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆమె నివాసానికి వెళ్లి భర్త రాము,కొడుకు యశ్వంత్ ను పరామర్శించి ఆర్థిక సహాయం అందించినారు. పూర్తిగా కోలుకునే వరకు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఏ కష్టం వచ్చినా పార్టీ అన్ని రకాలుగా అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న, మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి, బిఆర్ఎస్ 7వ వార్డు సభ్యులు గుజ్జ రామకృష్ణ,గ్రామ సీనియర్ నాయకులు అంగిరేకుల రమణరావు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, మండల నాయకులు వీరస్వామి, బిఆర్ఎస్ గ్రామ నాయకులు రామనబోయిన బుచ్చాలు, పులిపలుపుల రమేష్,చింతల వీరయ,సోమయ్య, లింగయ్య, సుదీర్,సతీష్,గోపి, వెంకటేష్, లింగయ్య, లింగరాజు,మధు, డ్యానీ,మహేష్, వినయ్ కుమార్,వివేక్,కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం..

### సర్పంచ్ బా నోతు లక్ష్మా.

*ఏన్కూరు,జనవరి 19, ప్రభాతవార్త :*
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా మం జూరైన సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు.మండల పరిధిలోని బ ద్రు తండా గ్రామపంచాయతీలోని ఒంటి గుడిసె గ్రామంలో.. ఆరెం చంటి ఇంటి నుండి ఆరెం వెంకటేశ్వర్లు ఇంటి వరకు..తొమ్మిది లక్షల రూపాయలతో చేపట్టి న సీసీ రోడ్డు పనులను..నూతనంగా బాధ్యతలు చేపట్టిన గ్రామపం చాయతీ సర్పంచ్ భానోతు లక్ష్మా చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా బానోతు లక్ష్మా మాట్లాడుతూ..పల్లెల్లో గల్లీ గల్లీ సీసీ రోడ్లు వే యడం జరుగుతుందని..ప్రస్తుతం మట్టి రోడ్డు లేని గ్రామాల లక్ష ్యంగా ప్రభు త్వం రోడ్లు మంజూరు చేసి నిర్మిస్తుందని ఆయన అన్నారు.ఒంటి గుడిసె గ్రా మంలో సీసీరోడ్డు ప్రా రంభించడంతో ఆ గ్రామ ప్రజలు..వైరా నియోజక వర్గ శాసన సభ్యులు మా లోతు రాందాస్ నాయక్ కు..కాంగ్రెస్ పార్టీ గ్రామపంచాయతీ సర్పంచ్ బానో తు లక్ష్మాకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమములో ఉపసర్పం చ్ ఎస్.కె గాలిబ్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు లచ్చిరాం నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్వర్ణ నరేందర్,ఏ న్కూరు మాజీ ఎంపీటీసీ మేడా ధర్మారావు,ఓబీసీ మండల అధ్యక్షుడు మొగిలి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవుసింగ్ ,గ్రామపంచాయతీ వార్డుమెంబర్లు,మాజీ ఉపసర్పంచ్ వీరబాబు,గ్రామ పెద్దలు బడేటి అంకమ్మరావు,బానోతు చంద్రు, ఆరెం వెంకటేశ్వర్లు, తాటికోటయ్య,మందరికల నాగేశ్వరరావు,మందరికల నా గరాజు,మాలోతు కిషన్,భూక్యా మాన్ సింగ్,తేజావత్ లింగయ్య,బానోతు శంకర్ ,గ్రామపంచాయతీ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.



# ఏన్కూరులో బస్ స్టాండ్ లేమితో.. నీడ ఎక్కడ..?

**బస్సు స్టాండ్ లేక ప్రయాణికుల ఇక్కట్లు**

**ప్రయాణికులకు నిలవనీడలేదు.. కూర్చొనే పరిస్థితి లేదు**

**గంటల తరబడి ఎండలోనే ఉంటున్న దుస్థితి**



**ఏన్కూరు, జనవరి 19, ప్రభాతవార్త**

ఏన్కూరు మండల కేంద్రం నుండి వివిధ గ్రామాల ప్రజలు వందలాది మంది ప్ర తి రోజు బస్సులలో ప్రయాణిస్తున్నప్పటికీ బస్ స్టాండ్ లేక నిత్యం ప్రయాణం చేసే ప్రజలు గంటల తరబడి ఎండలోనే నిలబడే పరిస్థితి దాపురించింది.మం డల కేంద్రమైన ఏన్కూరులో ప్రధాన సెంటర్ నందు బస్ స్టాండ్ లేకపోవడంతో తో ప్రయాణికుల బాధలు వర్ణతీతంగా మారుతున్నాయి. ఏన్కూరు నుండి ఖ మ్మం.. హైదరాబాదు.. విజయవాడ తదితర ప్రాంతాలకు ప్రతిరోజు వందలాది మంది ప్రయాణికులు.. వ్యాపారస్తులు ప్రయాణిస్తుంటారు. అయితే ప్రధాన సెంటర్లో బస్సుల కోసం ఎదురు చూసే సమయంలో కనీసం నిలబడేందుకు సరి అయిన నీడ లేక రోడ్డు పైనే ప్రయాణికులు పడిగాపులు కాయాల్సిన పరి స్థితి నెలకొంది.పక్కనే ఉన్న దుకాణాల సముదాయాలు ముందు..రోడ్డుపై ప్ర యాణికులు నిరీక్షి స్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ప్రధాన సెంటర్లో ప్రయాణికులు ఎక్కాల్సిన బస్సులు వచ్చే వరకు నిరీక్షి ంచే ప్రయాణికులు కూ ర్చోవడానికి కనీసం సదుపాయాలు లేక..మహిళలు అత్యవసర పరిస్థితుల్లో తీర్చుకోవడానికి కనీస అవసరాలైన మూత్రశాలలు లేకపోవడంతో అనేక పా ట్లు పడుతున్నారు.మండుతున్న ఎండలకు తట్టుకోలేక గంటల కొద్ది దుకాణా ల సముదాయాలు ముందు..నిరీక్షి స్తూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామ ని ప్రయాణికులు వాపోతున్నారు.ఇది గమనించిన దుకాణదారులు మా షా పుల ముందు నిలబడి ఉండవద్దని మీరు అలా ఉండటంతో మాకు బేరాలు ఉండటం లేదని..వచ్చే వాళ్ల కూడా మిమ్మల్ని చూసి రాకుండా..బేరాలు చే యకుండా వెళ్లి పోతున్నారని..నెల రాగానే కిరాయిలు కట్టలేక చచ్చి పోతు న్నామని చెప్పడంతో.. ప్రయాణికులు ఉసూరు మంటూ చేసేది ఏమీ లేక ఏ మి అనలేక పక్కనే నిల్చుంటున్నారు. నిలువ నీడ లేకుండా ఎండా.. వాన.. చలి అంటూ తేడా లేకుండా గంటల కొద్దీ బస్సులు వచ్చే వరకు నిలుచొని ఎదురు చూస్తున్నారు.ఇక్కడ నుంచి ప్రయాణికులు ప్రతి నిత్యం తిరిగే బస్సులలో ప్ర యాణం చేస్తున్నప్పటికీ వారి ద్వారా ఆదాయం వస్తున్నప్పటికీ ఇక్కడ ప్రధా న కూడలిలో ప్రయాణికుల కోసం బస్ స్టాండ్ నిర్మించడంలో అధికారులు ని రక్ష ్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.బస్ స్టాండ్ లేక పోవడం తో ప్రయాణికుల ఇక్కట్లు వర్ణాతీతంగా ఉన్నాయి. నిలవ నీడ లేక.. ఎండలో ఎండుతూ..వానకు తడుస్తూ ప్రయాణికులు పడే బాధలు అన్నీ ఇన్ని కావు. ప్రధాన సెంటర్లో బస్సు స్టాండ్ కొరత వల్ల ప్రయాణికులను తీవ్రంగా బాధిస్తుంది. ముఖ్యంగా వృద్ధులు.. మహిళలు.. విద్యార్థులు..ఇబ్బందులు పడుతున్నా రు.ప్రధాన సెంటర్లో బస్ స్టాండ్ ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిరక్ష్యా నికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.ప్రభుత్వాలు మారిన..ప్రజల కష్టా లు తీరడం లేదు.ఇక్కడి నుంచే దూర ప్రాంతాలకు ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు.ఎండ..వానకు తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుందని ప్రజలు వా పోతున్నారు. నిలవ నీడ లేక పాట్లు పడుతున్నామని.. బస్సులు వచ్చే వరక రోడ్ల పైన పడిగాపులు కాస్తున్నారు.ప్రతి రోజు విద్యార్థులు.. ఉద్యోగులు.. ప్రజలు.. వ్యాపారస్తులు.. అధికారులు ఇక్కడి నుంచే రాక పోకలు సాగిస్తుంటారు. బయట ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రజలు మండల కేంద్రానికి రాక తప్పదు.ఇక్క డ బస్ స్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు రోడ్డుపైన నిలబడాల్సిన పరిస్థితి దాపురించింది. ఎండకు ఎండుతూ వర్షానికి తడవాల్సి వస్తుందని బస్ స్టాండ్ ఏర్పాటు చేయాలని పాలకులను.. అధికారులను కలిసి విన్నవించినప్పటికీ ఎలాంటి ఫలితం ఉండడం లేదని స్థానికులు వాపోతున్నారు.రోడ్డుపైన ప్రమాద కరంగా ఉన్నప్పటికీ రోడ్డు పక్కనే నిలబడుతున్నారు.. వృద్ధులు..మహిళలు.. చిన్నారుల ఇబ్బందులు వర్ణాతీతం.బస్ స్టాండ్ లేక..బస్సులను రోడ్డు మధ్య లోనే ఆపి..ప్రయాణికులు ఎక్కడం.. దిగడం చేస్తుండడంతో దీంతో ట్రాఫిక్ స మస్యఏర్పడుతుంది. ప్రధాన సెంటర్లో బస్ స్టాండ్ ను నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని మండల ప్రజలు.. గ్రామస్తులు.. ప్రయాణికులు కోరుతున్నారు.



# ఇల్లందు రైతాంగ సమస్య పరిష్కారమే ధ్యేయం

**ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డితో భేటీ..**

**మార్కెట్ యార్డ్ ఆధునీకరణపై చర్చ**

**ఇల్లందు, జనవరి 19, ప్రభాతవార్త**

ఇల్లందు నియోజకవర్గ రైతాంగ సంక్షేమం మరియు వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిపై ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక దృష్టి సారించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఆదర్శనగర్ బుర్గురామకృష్ణారావు భవనంలో రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డిని ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న సాగునీరు, విత్తనాలు, మరియు మౌలిక సదుపాయాల సమస్యలను చైర్మన్ దృష్టికితీసుకెళ్లారు.త్వరలోనే మార్కెట్ యార్డులో నూతన రైతు కమిషన్ చైర్మన్‌తో భేటీ అనంతరం, ఎమ్మెల్యే మార్కెటింగ్ పర్యవేక్షణ ఇంజనీర్ (అఫీషియేటింగ్) రంగు లక్ష ్మణ్ గౌడ్‌ను కలిశారు. ఇల్లందు మార్కెట్ యార్డ్‌లో రైతులకు అవసరమైన గోదాములు, ఇతర నూతన నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించాలని కోరారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందిస్తూ, త్వరలోనే పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాంరెడ్డి గోపాల్ రెడ్డి , సపావట్ రాములు నాయక్ రైతు కమిషన్‌డైరెక్టర్లు,బానోత్ రాంబాబు ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్,ధారవత్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ మోడల్ విలేజ్ దేశంలోనే విప్లవాత్మక కార్యక్రమం

**ప్రతి ఇల్లు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కావాలి**

**రాష్ట్రంలో 81 గ్రామాల్లో 1,380 కోట్లు వెచ్చించి ప్రజలకు ఉచితంగా సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు**

**ప్రతి ఇంటికి సంవత్సరానికి 14వేలు ఆదాయం**

**సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం**

**బోనకల్, ప్రభాతవార్త :**

ప్రతి ఇల్లు, వ్యవసాయ పంపు సెట్టు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మారాలని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం దేశంలోనే కాదు ప్రపంచంలో ఓ విప్లవాత్మక కార్యక్రమమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో డిప్యూటీ సీఎం సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్తును గృహ వినియోగదారులు, వ్యవసాయదారులు వాడుకున్నంత వాడుకొని మిగిలినది రాష్ట్ర విద్యుత్ శాఖకు అమ్ముకునేలా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చులు భరిస్తూ ఏర్పాటుచేసిన సోలార్ మోడల్ విలేజ్ కార్యక్రమం ఓ ప్రత్యేకమైనదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టామని కొడంగల్, బోనకల్ మండలాల్లో పూర్తిగా రాష్ట్రంలో మిగిలిన కొన్ని గ్రామాల్లో ఈ పైలెట్ ప్రాజెక్టు చేపట్టినట్టు తెలిపారు. ఇళ్లపై కప్పుల పైన మాత్రమే కాకుండా వ్యవసాయ పంపుసెట్ల పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 81 గ్రామాల్లో 1,380 కోట్లు ఈ కార్యక్రమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెచ్చిస్తుందని తెలిపారు. బోనకల్లు మండలంలో 22 గ్రామాలకు గాను 306 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన బోనకల్లు మండలం రావినూతల గ్రామంలో 24 కోట్లు వెచ్చిస్తున్నట్లు తెలిపారు. సంవత్సరం మొత్తం మీద సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా ఒక కుటుంబ 14 వేల వరకు ఆదా చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఉత్పత్తి అయిన సోలార్ విద్యుత్తును ఇంటి అవసరాల కోసం వాడుకునేది వాడుకోగా సంవత్సరం మొత్తంగా కనీసం గా 1086 సోలార్ విద్యుత్ యూనిట్ లను యూనిట్ కు 2.57 రూపాయల చొప్పున విద్యుత్ సంస్థలకు విక్రయిస్తే సంవత్సరంలో ఒక కుటుంబానికి కనీసంగా నాలుగు నుంచి ఐదు వేలు మిగులుతుందని వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ ఆలోచించి అమలులోకి తెచ్చిన పథకం ఇది అని తెలిపారు. మహిళలు ఇళ్లల్లో ఉత్పత్తి చేసిన సోలార్ విద్యుత్ ను పొదుపుగా వాడుకొని ప్రభుత్వ విద్యుత్ సంస్థలకు విక్రయిస్తే పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతుంది కరెంటు బిల్లు కట్టాల్సిన పని ఉండదు. ఈ కార్యక్రమంలో ద్వారా మిగిలే డబ్బును పిల్లల చదువులు, కుటుంబ వైద్య అవసరాల కోసం వినియోగించుకొని కుటుంబాలు ఆర్థికంగా బలపడేందుకు మహిళలు కృషి చేయాలని సూచించారు. ఇప్పటివరకు మనం విద్యుత్ సంస్థలకు డబ్బులు చెల్లించాం కానీ ఇకనుంచి విద్యుత్ సంస్థలే ప్రజలకు డబ్బులు చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం వివరించారు. రైతులు వ్యవసాయ పంప్ సెట్ ల పైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చులతో ఈ సోలార్ విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని వివరించారు. సోలార్ విద్యుత్ సంవత్సరం మొత్తం ఉత్పత్తి అవుతుంది వ్యవసాయ పనులు సంవత్సరంలో ఏడు నెలలు మాత్రమే ఉంటాయి, కాలువల ద్వారా నీటి సౌకర్యం అందుతుంది ఈ సమయాల్లో ఉత్పత్తి అయిన విద్యుత్ ను విద్యుత్ సంస్థలకు విక్రయించి రైతులు ఆదాయం సంపాదించే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు పంటల ఉత్పత్తి తో పాటు సోలార్ విద్యుత్తు ఉత్పత్తి ద్వారా డబ్బులు సంపాదించాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనలని డిప్యూటీ సీఎం తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం రైతులు పొలంలో ఒక సోలార్ షెడ్డు వేసుకుంటే విద్యుత్ ఉత్పత్తి తో పాటు ఆ షెడ్డు లో విశ్రాంతి తీసుకోవచ్చు, గేదెలను కట్టేయవచ్చు, పనిముట్లు దాచుకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల పైన సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు ఏర్పాటు చేసే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది అన్నారు. వాతావరణం కలుషితం అయితే రకరకాల అనారోగ్యాలు ఏర్పడతాయి వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సోలార్ విద్యుత్ ఉత్పత్తిని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని తెలిపారు. రైతులు వరి పంట కోత అయ్యాక మిగిలిన వ్యర్థాలకు నిప్పు పెడుతున్నారు ఇది ఆరోగ్యానికి అత్యంత ప్రమాదకరమని ఈ తరహా చర్యలు రైతులు చేపట్టవద్దని డిప్యూటీ సీఎం కోరారు. బహిరంగ సభకు ముందు రావినూతల గ్రామంలో ఓ ఇంట్లో ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్తు ప్లాంటు పనితీరును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ, రెడ్కో అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్ ఎన్ పి డి సి ఎల్ సి ఎం డి వరుణ్ రెడ్డి, రెడ్కో ఎండి అనీల , కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.